మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 202 | మంగళవారం 28- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028



## ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అలంరాంతో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణమంతా కూరగాయలతో అలకరించారు. ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా శాకంబరీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు పండి, దేశం సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రతి ఏడాది శాకంబరీ ఉత్సవాలను నిర్వహిస్తారు.


## తిరుపతిలో కలకలం..
## తొలి కరోనా కేసు నమోదు

తిరుపతి అర్బన్ లో 65 ఏళ్ల వృద్ధురాలికి కరోనా పాజిటివ్

కుటుంబ సభ్యులకు వైరస్ లక్షణాలు లేవన్న అధికారులు

రాష్ట్రంలో 49కి చేరిన కోరోనా కేసులు

2లో



## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం..

ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం

సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52

పచ్చి బియ్యం కేజీ రూ. 50

2లో



## నిరసన జరుగుతోందని లాఠీచార్జ్ చేయడం సరికాదు..

ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు విచారణ

పోలీసులు హద్దులు మీరి ఉంటే స్వతంత్రంగా దర్యాప్తు జరగాలని సూచన

విద్యార్థులకైనా, పోలీసులకైనా గాయాలు కావడం సమానంగా ఆందోళనకరమన్న కోర్టు

2లో



నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో పోలీసులు బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు

# రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...

పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ

2లో

మీకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారని విద్యార్థులతో వ్యాఖ్య

మౌలిక వసతులున్నా అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉండటంపై అసంతృప్తి

విద్యా సంస్కరణలు పూర్తయ్యాయని, ఇక ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆదేశం

మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాకానుకలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న వైనం



రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను

# విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

## ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ డిమాండ్

దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇందుకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు.

2లో



## ప్రపంచ పటంలో సారనాథ్..

బుద్ధుడి తొలి బోధనల క్షేత్రానికి యునెస్కో వారసత్వ హోదా



ఉత్తరప్రదేశ్‌లోని సారనాథ్‌కు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా

భారత్‌లో ఈ గుర్తింపు పొందిన 45వ ప్రదేశంగా సారనాథ్ రికార్డు

గౌతమ బుద్ధుడు తన తొలి ధర్మోపదేశం చేసింది ఇక్కడే

2లో

## చెవిరెడ్డి భాస్కరరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

లిక్కర్ కేసులో దొడ్డ సత్యప్రసాద్ కు ముందస్తు బెయిల్ మంజూరు

చేయడాన్ని సవాల్ చేసిన చెవిరెడ్డి

సత్యప్రసాద్, వాసుదేవరెడ్డిలను అప్రూవర్లుగా మారుస్తున్నారన్న చెవిరెడ్డి

చెవిరెడ్డి పిటిషన్ ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

వివరాలు2లో



## తెలంగాణ జాగృతికి కొత్త సారథి..

రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి

ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్న కవిత

నియామక ఉత్తర్వులు జారీ

2లో

2006లో తెలంగాణ జాగృతి స్థాపన

బతుకమ్మకు ప్రపంచవ్యాప్త గుర్తింపులో కీలక పాత్ర

కొత్త నాయకత్వంపై కవిత ఆశాభావం

తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై



## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



2లో

## ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు



ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం

విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

2లో

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో

# రంగనాథ్‌ను తప్పించండి!

ఆ 63 కేసులు వేసింది భూకబ్జాదారులే చట్టపరంగా ఎదుర్కొంటా: రంగనాథ్

హైడ్రాకు సరైన కమిషనర్‌ను నియమించండి

తెలంగాణ సీఎస్‌కు సిఫారసు చేసిన హైకోర్టు

ఉన్నతాధికారిగా పదే పదే కోర్టు ధిక్కరణలు

ఏడాదిన్నరలో రంగనాథ్‌పై 63 ధిక్కార కేసులు

కొనసాగిస్తే చట్టబద్ధమైన పాలనకు ప్రమాదం

ప్రభుత్వానికి సూచించిన జస్టిస్ అనిల్ కుమార్

అఫిడవిట్‌తో హైకోర్టుకు రంగనాథ్ క్షమాపణలు

వాటిని తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం

న్యాయ సలహా తర్వాతే అప్పీలుకు.. సర్కార్ నిర్ణయం

2లో






ప్రభుత్వ ఆస్తులు, జలవనరుల రక్షణ, విపత్తు నిర్వహణ చర్యలు వంటి ప్రజోపయోగ పనుల కోసం ఏర్పాటైన హైడ్రాకు సరైన వ్యక్తిని కమిషనర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కి హైకోర్టు సోమవారం విజ్ఞప్తి చేసింది. ప్రస్తుత కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి నుంచి వీలైనంత వేగంగా తొలగించాలని కోరింది. మల్కాజిగిరి మండలం లోతుకుంట సర్వే నంబర్ 1, 2లలో శాంతాశ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి సంబంధించిన 40 ఎకరాల ప్రైవేటు పట్టా భూమిలోకి వెళ్లరాదన్న ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించడంపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయి. గత విచారణల సందర్భంగా హైడ్రా కమిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు.. సైన్యాన్ని సైతం మోహరిస్తామని హెచ్చరించింది. సోమవారం ఈ వ్యాజ్యాలపై జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరు కాలేదు. అయితే, హైకోర్టుకు లిఖితపూర్వక క్షమాపణలు తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. పిటిషనర్ చేసినవన్నీ తప్పుడు ఆరోపణలని, సదరు భూమిలోకి హైడ్రా ప్రవేశించలేదని తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కోర్టువీ ధిక్కరణపై రంగనాథ్ క్షమాపణలు తెలియజేశారని.. ఈ నేపథ్యంలో కేసులు ముగించాలని కోరారు. కేసులను ముగించేందుకు సిద్ధంగా ఉన్నామని, వివరణ పూర్వక తీర్పు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ప్రపంచ పటంలో సారనాథ్..

వారణాసికి సమీపంలో, ప్రశాంత వాతావరణంలో కనిపించే సారనాథ్ చారిత్రక ప్రాధాన్యతను ప్రపంచం మరోసారి గుర్తించింది. గౌతమ బుద్ధుడు తన తొలి ధర్మోపదేశం చేసిన ఈ పవిత్ర బౌద్ధ క్షేత్రానికి ప్రతిష్ఠాత్మక యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. దీంతో యునెస్కో జాబితాలో చేరిన 45వ భారతీయ ప్రదేశంగా సారనాథ్ నిలిచింది. వందల ఏళ్ల నాటి స్థూపాలు, జింకల వనంతో నిశ్శబ్దంగా కనిపించే ఈ ప్రాంతం, ఒకప్పుడు ప్రపంచ గతిని మార్చిన చారిత్రక ఘట్టానికి వేదికైంది.రాజభోగాల నుంచి జ్ఞానాన్వేషణ వరకుసారనాథ్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలంటే, చరిత్రలోకి వెళ్లాల్సిందే. నేటి నేపాల్‌లోని లుంబినిలో రాజకుటుంబంలో జన్మించిన సిద్ధార్థ గౌతముడు, అన్ని సౌకర్యాల మధ్య పెరిగాడు. అయితే, ఒకసారి నగరం బయటకు వెళ్లినప్పుడు వృద్ధాప్యం, అనారోగ్యం, మరణం, చివరగా ఒక సన్యాసిని చూశాడు. ఈ నాలుగు దృశ్యాలు ఆయనను తీవ్రంగా కలచివేశాయి. మానవ జీవితంలోని దుఃఖానికి కారణం తెలుసుకోవాలనే తపనతో తన రాజభోగాలను, కుటుంబాన్ని విడిచిపెట్టి సత్యాన్వేషణకు బయలుదేరాడు.కొన్నేళ్లపాటు కఠోరమైన తపస్సు చేసి, శరీరాన్ని శుష్కింపజేసుకున్నా ఆయనకు సమాధానం దొరకలేదు. ఆ తర్వాత అతివాద మార్గాలను విడిచిపెట్టి, బోధ్ గయలోని ఒక బోధి వృక్షం కింద మధ్యేమార్గంలో ధ్యానం చేసి జ్ఞానోదయం పొందాడు. అప్పటి నుంచి ఆయన గౌతమ బుద్ధుడిగా మారాడు.

**ధర్మచక్ర పరివర్తనం జరిగింది ఇక్కడే** జ్ఞానోదయం పొందిన తర్వాత తాను తెలుసుకున్న సత్యాన్ని ప్రపంచానికి చెప్పాలా? వద్దా? అని బుద్ధుడు చాలా వారాల పాటు మౌనంగా ఆలోచించాడు. చివరకు కరుణతో తన జ్ఞానాన్ని పంచాలని నిర్ణయించుకున్నాడు. తన తొలి ధర్మోపదేశం కోసం ఒకప్పటి కాశీ నగరానికి దగ్గరలో ఉన్న ప్రశాంతమైన జింకల వనాన్ని (మృగదావం) ఎంచుకున్నాడు. అదే నేటి సారనాథ్.ఇక్కడే ఒకప్పుడు తనతో కలిసి తపస్సు చేసిన ఐదుగురు సహచరులను కలిసి, వారికి తన తొలి ఉపదేశం చేశాడు. దీనినే 'ధర్మచక్ర పరివర్తన సూత్రం' అంటారు. ఇందులో భాగంగా బౌద్ధ ధర్మానికి మూలస్తంభాలైన నాలుగు ఆర్య సత్యాలు, అష్టాంగ మార్గాన్ని ఆయన ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ సంఘటన నుంచే బౌద్ధ సంఘం ప్రారంభమైంది. ఇక్కడి నుంచే బౌద్ధం శ్రీలంక, ఆగ్నేయాసియా, చైనా, జపాన్ దేశాలకు విస్తరించింది.

**నేటి సారనాథ్.. చారిత్రక సంపద** ప్రస్తుతం వారణాసికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సారనాథ్‌లో చరిత్ర సజీవంగా కనిపిస్తుంది. బుద్ధుడు జ్ఞానోదయం తర్వాత తన తొలి వర్షాకాలాన్ని గడిపిన ప్రదేశంగా భావించే మూలగంధకుటి విహార శిథిలాలను ఇక్కడ చూడవచ్చు. ఆయన తొలి ఉపదేశం చేసిన చోట నిర్మించినట్లుగా భావించే భారీ ధమేఖ స్థూపం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. తన ఐదుగురు సహచరులను కలిసిన ప్రదేశంలో చౌఖండి స్థూపం నిర్మించారు. ఇక్కడి అత్యంత ముఖ్యమైన కట్టడాలలో అశోక చక్రవర్తి క్రీ.పూ. 273-232 మధ్యకాలంలో నిర్మించిన ఇసుకరాయి స్తంభం ఒకటి. దీనిపై ఉన్న నాలుగు సింహాల తలాటం (లయన్ క్యాపిటల్) నేడు మన భారత జాతీయ చిహ్నంగా మారింది. మన కరెన్సీ నోట్లు, పాస్‌పోర్ట్‌లపై కనిపించే ఈ చిహ్నానికి సారనాథ్ పుట్టినిల్లు కావడం విశేషం. యునెస్కో గుర్తింపుతో ఈ చారిత్రక క్షేత్రానికి ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాధాన్యత పెరిగింది.

## చెవిరెడ్డి భాస్కరరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దొడ్డ వెంకట సత్యప్రసాద్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాలు చేస్తూ చెవిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.విచారణ సందర్భంగా పిటిషనర్ లేవనెత్తిన పలు అభ్యంతరాలపై స్పందించిన సుప్రీంకోర్టు... భవిష్యత్తులో ఏవైనా అనుమానాలు లేదా అభ్యంతరాలు ఉంటే సరైన సమయంలో తగిన ఆధారాలతో కోర్టును ఆశ్రయించవచ్చని స్పష్టం చేసింది. వైసీపీ అధినేత జగన్ ను ఈ కేసులో ఇరికించేందుకే సీఐడీ, సిట్ అధికారులు కుట్ర పన్ని దొడ్డ వెంకట సత్యప్రసాద్, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డిలను అప్రూవర్లుగా మారుస్తున్నారని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన స్పెషల్ లీవ్ పిటిషన్ లో తీవ్ర ఆరోపణలు చేశారు. అందుకే సత్యప్రసాద్ ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని ఆయన కోరగా, సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చడంతో ఏపీ రాజకీయాల్లో ఈ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ జాగృతికి కొత్త సారథి..

ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలి బాధ్యతలను మారిపల్లి మాధవికి అప్పగించారు. సంస్థ ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయమని చెబుతున్న నాయకత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ లక్ష్యాలతో ముందుకు సాగుతామనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.మారిపల్లి మాధవిని నియమిస్తూ కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కొత్త నాయకత్వంలో జాగృతి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన లక్ష్యమని కవిత పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు గుర్తు చేశారు. ఉద్యమానికి సాంస్కృతిక బలం చేకూర్చడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ ప్రత్యేకతను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు సంస్థ నిరంతరం కృషి చేసిందని చెప్పారు. అదే స్ఫూర్తితో ముందుకూ ప్రయాణం కొనసాగుతుందని వెల్లడించారు. తెలంగాణ పల్లెలకే పరిమితమైన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో జాగృతి విశేష కృషి చేసిందని కవిత పేర్కొన్నారు. బతుకమ్మ ఉత్సవాల ద్వారా మహిళలను పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఘనత ఈ సంస్థకే దక్కుతుందన్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు నిరంతరం పనిచేసిందని వివరించారు.

# రంగనాథ్‌ను తప్పించండి!

రంగనాథ్ క్షమాపణలను తిరస్కరించింది. వీలైనంత వేగంగా ఆయనను హైడ్రా కమిషనర్‌గా తొలగించాలని సీఎసకు విజ్ఞప్తి చేసింది. "రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ ర్యాంకు కలిగిన సీనియర్ ఐపీఎస్ రంగనాథ్ పదే పదే కోర్టు ఉల్లంఘనకు పాల్పడ్డారు. పదే పదే కోర్టు ధిక్కరణకు పాల్పడుతూ న్యాయవ్యవస్థ గౌరవ మర్యాదలను అపఖ్యాతి పాలు చేసేలా వ్యవహరిస్తున్నారు. ఆయనను అలాగే కొనసాగిస్తే రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలనకు ప్రమాదం ఏర్పడుతుంది. ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, జల వనరులను రక్షించే మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటైంది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ ఏడాదిన్న పదవీకాలంలో ఆయనపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదయ్యాయి. ఇలాంటి అధికారిని అలాగే పదవిలో కొనసాగిస్తే న్యాయ వ్యవస్థ గౌరవ మర్యాదలకు, చట్టబద్ధమైన పాలననకు ప్రమాదం. అనేకసార్లు ఆయనకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పెడచెవిన పెడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో మరో ప్రత్యామ్నాయం లేక ఆయనను తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఫార్సు చేస్తున్నాం. మొదటిసారి కోర్టు ధిక్కరణ తప్పులను క్షమించవచ్చని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో పేర్కొంది. ప్రస్తుత కేసులో ఏకంగా మూడుసార్లు కోర్టు తీర్పులను ఉల్లంఘించారు. ఇది ఆయన అహంకారపూరిత స్వభావాన్ని తెలియజేస్తోంది. గ్రీకు పురాణాల్లో సర్ప రూప జల రాక్షసి(లెర్నియన్ హైడ్రా) ఉంటుంది. దానిని నియంత్రించడం దాదాపు సాధ్యం కాదు. ప్రస్తుత హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా అలాగే తయారయ్యారు. పిటిషనర్ భూమిలోకి ప్రవేశించబోమని అడ్వకేట్ జనరల్ స్వయంగా ఇచ్చిన అండర్ టేకింగ్‌ను కూడా ఆయన పాటించలేదు. అధికారాన్ని ఏకపక్షంగా ప్రయోగిస్తే ప్రమాదకరంగా మారుతుంది. అన్ని సాక్ష్యాధారాలను పరిశీలించిన తర్వాత ఈ కోర్టు రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి రిలీవ్ చేయాలని సీఎస్‌కు విజ్ఞప్తి చేస్తోంది. ఆయన ఇలాగే కొనసాగితే చట్టబద్ధమైన పాలనకు ప్రమాదం. హైడ్రాకు సరైన కమిషనర్‌ను నియమించాలని కోరుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి స్థాయి ర్యాంకు కలిగిన ఆఫీసర్ పదేపదే కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న నేపథ్యంలోనే చాలా అప్రమత్తంగా ఉంటూ మేం ఆయనను తొలగించాలన్న వ్యాఖ్య చేస్తున్నాం" అని ధర్మాసనం పేర్కొంది.

**న్యాయ సలహా తర్వాతే అప్పీలుకు**

హై కోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయ సలహా తీసుకోవాలని నిర్ణయించింది. తీర్పు ప్రతి బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి అందనుంది. దీనిపై అప్పీలుకు వెళ్లాలా? అన్న దానిపై న్యాయసలహా తీసుకున్న తర్వాత తుది నిర్ణయం తీసుకుంటారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సోమవారం కోర్టు తీర్పు విషయం వచ్చింది. హైడ్రాను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించింది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో, చెరువుల పునరుద్ధరణలో, పార్కులు, ఆటస్థలాలను కబ్జాల నుంచి కాపాడటంలో హైడ్రా కీలక పాత్ర పోషించిందని ప్రభుత్వం భావిస్తోంది. హైకోరు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వ తుది నిర్ణయం ఏమై ఉంటుందా అనేది ఆసక్తిగా మారింది.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు. అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్‌తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ-పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే, వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# యువతలో అపోహల సృష్టికి వైసిపి యత్నం

### ఉద్యోగాల భర్తీ కేవలం బాబుతోనే సాధ్యం

### బొత్స వ్యాఖ్యలను ఖండించిన మంత్రి శ్రీనివాస్

పూర్తి అవాస్తవాలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా.. యువతలో అపోహలు సృష్టించేందుకు గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 9 సార్లు డీఎస్సీ నిర్వహించి..1.80 లక్షలకుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సృష్టించారని గుర్తు చేశారు. సోమవారం విజయనగరంలో ఆయన మాట్లాడుతూ.. సమైక్యాంధ్రలోనూ, నవ్యాంధ్రలోనూ ఉపాధ్యాయ ఉద్యోగాల సృష్టికర్త అంటే ముందుగా గుర్తొచ్చే పేరు చంద్రబాబేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టి 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసి మాట నిలబెట్టుకుందని అన్నారు. డీఎస్సీపై వైసీపీ ప్రభుత్వం 230కి పైగా కేసులు వేసినా.. ప్రభుత్వం జవాబు పత్రాలు, ఫలితాలు, ఎంపిక అన్ని విషయాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి.. తద్వారా పారదర్శకతను నిరూపించుకుందని వివరించారు. గత ప్రభుత్వంలో 8 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులు, యువతను మోసం చేసిందంటూ వైసీపీపై మంత్రి కొండపల్లి నిప్పులు చెరిగారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్‌ను వైసీపీ నేతలు ఎందుకు ప్రశ్నించరని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు ÷ల్ల÷నింగ్ స్టార్స్ అవార్డులు వస్తున్నాయని అన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా బొత్స సత్యనారాయణ పని చేశారని గుర్తు చేశారు. ఆయన ఆ స్థాయికి తగినట్లు మాట్లాడాలని సూచించారు. తక్షణమే మీ కామెంట్లు వెనక్కి తీసుకోవాలని బొత్సను మంత్రి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వోక్స్‌వ్యాగన్ లావాదేవీలతో బొత్స రాష్ట్రానికి పెద్ద మచ్చ తెచ్చారని.. దీంతో ఆ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ మహారాష్ట్రకు వెళ్లిందని వ్యాఖ్యానించారు. జిల్లాలో 583 మందికి గత డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చాయని.. పరీక్ష ఎంత పారదర్శకంగా జరిగిందో వాళ్లని అడిగితే చెబుతారని బొత్సకు చురకలంటించారు. మంగళవారం జరిగే మీ ధర్నాను ప్రజలు చీ కొడతారన్నారు.

# తిరుపతిలో కలకలం.. తొలి కరోనా కేసు నమోదు

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. తాజాగా తిరుపతిలో తొలి కరోనా కేసు నమోదయింది. తిరుపతి అర్బన్ ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కోవిడ్ పాజిటివ్‌గా తేలడంతో తిరుపతిలో మొదటి కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా, జూలై 23న నిర్వహించిన పరీక్షల్లో కరోనా నిర్ధారణ అయింది. అయితే ఆమె కుటుంబ సభ్యులకు జరిపిన పరీక్షల్లో ఎలాంటి వైరస్ లక్షణాలు లేవని వైద్యారోగ్య శాఖ స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కూడా కేసుల సంఖ్య పెరుగుతోంది. శనివారం ఒక్కరోజే ఏపీలో మరో 10 మందికి పైగా కరోనా బారిన పడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 49కి చేరగా, ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 24 మంది చికిత్స పొందుతున్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొత్త కేసులు వెలుగుచూడగా... కృష్ణా, తిరుపతి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనాతో నలుగురు మృతి చెందినట్లు వైద్యశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కేసుల సంఖ్య పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.

# రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...

మంత్రి లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.

**పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి**తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి 'ఏ' సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

**చిక్కీకే ఎక్కువ మంది ఓటు** అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్' అందజేత, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం (ఫైన్ రైస్) అందిస్తున్నామని తెలిపారు. "మీలో రాగిజావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం?" అని మంత్రి సరదాగా ప్రశ్నించగా, ఎక్కువ మంది చిక్కీకే ఓటేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలకు 2.76 రేటింగ్ ఉన్నప్పటికీ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్) కేవలం 0.9 శాతం రేటింగ్‌తో చాలా తక్కువగా ఉండటంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "అద్భుతమైన వసతులు, మంచి ఉపాధ్యాయులు ఉన్నా ఫలితాలు ఎందుకు రావడం లేదు? పట్టణానికి దగ్గరగా ఉన్న పాఠశాలలో ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదు" అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

**సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రెండూ ముఖ్యమే** విద్యావ్యవస్థ విజయవంతం కావాలంటే సాఫ్ట్‌వేర్ (బోధన), హార్డ్‌వేర్ (వసతులు) రెండూ ముఖ్యమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇంటర్మీడియట్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే వొకేషనల్ కోర్సుల ల్యాబ్‌లపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. 340 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఫలితాల్లో గణనీయమైన మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చి ఉత్సాహపరిచారు.

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఊరట కలిగిస్తూ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయించనున్నట్లు ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న ధరల నుంచి సామాన్యులను కాపాడేందుకు, ఏపీ ప్రజలకు అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలు కోసం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారంటూ పవన్ కల్యాణ్ కొనియాడారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు. బహిరంగ మార్కెట్ ధరలపై అత్యవసరంగా సమీక్షించి, రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రజలకు అందుబాటు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. ప్రభుత్వ తీరు సామాన్యుల ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# నిరసన జరుగుతోందని లాఠీచార్జ్ చేయడం సరికాదు..

చేసింది. శాంతియుతంగా, చట్టబద్ధంగా జరిగే నిరసనల్లో పాల్గొనడం ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేసింది. కేవలం ఆందోళన జరుగుతోందనే కారణంతో లాఠీచార్జ్‌కు దిగడం సరికాదని పేర్కొంది. పోలీసులు హద్దులు మీరి వ్యవహరించి ఉంటే స్వతంత్రంగా దర్యాప్తు జరగాలని సూచించింది.విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'సంసద్ చలో' నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్యలపై దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం విచారించింది. దేశవ్యాప్తంగా నిరసనల సమయంలో పోలీసులు అనుసరించాల్సిన విధానంలో ఏకరూపత అవసరమని అభిప్రాయపడింది. నిరసన జరిగిందనే కారణంతో బలప్రయోగం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా గాయపడిన పోలీసుల కుటుంబాల తరఫున వాదించేందుకు వచ్చిన న్యాయవాదికి కూడా కోర్టు అనుమతి ఇచ్చింది. విద్యార్థులకైనా, పోలీసులకైనా గాయాలు కావడం సమానంగా ఆందోళనకరమేనని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ వ్యాఖ్యానించారు. నిరసనలను ఎదుర్కొనే పోలీసులకు హెల్మెట్లు వంటి రక్షణ పరికరాలు ఎందుకు అందించలేదని రాష్ట్రాలను ప్రశ్నించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని పిటిషన్లను మంగళవారం కలిపి విచారించనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.

# విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రూరమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏకే-47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణి కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గడంతో పాటు, విద్యార్థుల గొంతు అణచివేసేందుకు అన్ని మార్గాలను ఉపయోగిస్తోందని చెప్పుకొచ్చారు. దేశంలోని విద్యార్థులందరికీ ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులపై కేసులు పెట్టడం కాకుండా, వారిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, జులై 25న బిహార్ బంద్ సందర్భంగా సివాన్ జిల్లాలో పోలీసులు ఏకే-47తో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## కడప పాత బస్టాండ్ దుస్థితిపై కాంగ్రెస్ ఆందోళన వెంటనే ఆధునీకరణ చర్యలు చేపట్టాలి: బండి జకరయ్య



**కడప, జూలై 27:** కడప నగరంలోని పాత ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజలకు అందుతున్న సౌకర్యాలను సోమవారం కడప కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా బండి జకరయ్య మాట్లాడుతూ, పాత బస్టాండ్‌లో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉందని, బస్సుల పార్కింగ్ ప్రదేశంలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల దుర్వాసన వ్యాపించి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ఆర్టీసీ క్యాంటీన్ అత్యంత అధ్వాన్నంగా ఉండటంతో పాటు, మరుగుదొడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండి ప్రయాణికులు వాటిని వినియోగించలేని స్థితి నెలకొన్నదని విమర్శించారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఉపయోగించే బస్టాండ్‌లో కనీస పారిశుద్ధ్య ప్రమాణాలు కూడా పాటించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కడప నగరాన్ని మాస్టర్ ప్లాన్ పరిధిలోకి తీసుకొస్తూ 2023లో జారీ చేసిన జి.ఓ. నెం.39 ప్రకారం నగర అభివృద్ధి చర్యలు వేగవంతం కావాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని బండి జకరయ్య అన్నారు. పాత బస్టాండ్‌ను ఆధునీకరించి, పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను తక్షణమే మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కడప కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన బండి జకరయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, జిల్లా కలెక్టర్ గారి తరఫున వెంకటపతి గారికి వినతిపత్రం సమర్పించి, పాత బస్టాండ్ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, కేకేసి నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, 43వ డివిజన్ ఇంచార్జ్ జాబీర్ అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, డీసీసీ కార్యదర్శి అబు తల్హా, 40వ డివిజన్ ఇంచార్జ్ జహర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ సేవలపై ప్రజల అభిప్రాయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత

### ప్రజలు క్యూ ఆర్ కోడ్‌ను తప్పనిసరిగా వినియోగించాలి

### ప్రజల అభిప్రాయాలతోనే సేవలకు మరింత మెరుగుదల

### వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి..

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించాలని వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి కోరారు..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన తహసీల్దార్.. తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సమావేశాలకు హాజరయ్యే వల్లూరు మండల పరిధిలోని ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి, అందించిన సేవలపై తమ అభిప్రాయాలు, సూచనలు నమోదు చేయాలని కోరారు.. ప్రజల నుంచి వచ్చే స్పందన ప్రభుత్వ సేవల పనితీరును అంచనా వేయడమే కాకుండా, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.. ప్రజల సౌకర్యార్థం మండల పీజీఆర్ఎస్ కేంద్రాలు, మండల కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, హెల్ప్‌డెస్కులు, ఫిర్యాదు కౌంటర్లు, నోటీస్ బోర్డులు తదితర ప్రజా ప్రదేశాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.. వల్లూరు మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సేవలపై తమ విలువైన అభిప్రాయాలను నమోదు చేసి, ప్రజా సేవల నాణ్యత పెంపునకు సహకరించాలని కోరారు..



## అపోహలకు చెక్...

### ఆధారాలతోనే ఖాజీపేట చరిత్ర రచన...

### చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్



**ఖాజీపేట: నంది పత్రిక ప్రతినిధి జూలై 27** ఖాజీపేట మండల చరిత్ర పుస్తకంపై ఇటీవల వస్తున్న విమర్శలు, అపోహల నేపథ్యంలో చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్ ప్రజలకు స్పష్టీకరణ ఇచ్చారు. అనారోగ్య కారణాల వల్ల కొంతకాలంగా ప్రజలను ప్రత్యక్షంగా కలవలేకపోయానని, అయితే తన గురించి కొందరు అసత్య ప్రచారం చేస్తున్నట్లు స్నేహితుల ద్వారా తెలిసి తీవ్ర మనస్తాపానికి గురయ్యానని తెలిపారు. తాను రచించిన "ఖాజీపేట చరిత్ర" పుస్తకం ఏ ఒక్క మతానికి లేదా వర్గానికి పరిమితమైనది కాదని, పూర్తిగా చారిత్రక ఆధారాలు, కైఫియాతులు, శాసనాలు, పరిశోధనా గ్రంథాల ఆధారంగా రూపొందించానని వివరించారు. ఈ పుస్తకంలో శ్రీ నాగనాథేశ్వర స్వామి దేవాలయ చరిత్ర, పుష్పగిరి ఆలయాల విశిష్టత, దుంపలగట్టు అంకాలమ్మ చరిత్ర, ఖాజీపేట దర్గా షరీఫ్, ఖాజీపేట చర్చితో పాటు మండలంలోని 55 గ్రామాల చరిత్రను సమగ్రంగా నమోదు చేసినట్లు తెలిపారు. పుస్తక ముసాయిదాను జిల్లా కలెక్టర్‌కు, తెలుగు భాష పరిశోధనకు ప్రసిద్ధి చెందిన సి.పి. బ్రౌన్ గ్రంథాలయంలోని చరిత్ర పరిశోధకులకు చూపించి, వారి సూచనలు, పరిశీలనల అనంతరమే ముద్రణకు సిద్ధం చేశానని వెల్లడించారు. ఖాజీపేటకు సంబంధించిన శాసనాలు, చారిత్రక ఆధారాలను పరిశీలించి ఎంతో శ్రమతో ఈ గ్రంథాన్ని సిద్ధం చేశానని పేర్కొన్నారు. తాను ఖాజీపేటలోనే జన్మించి, విద్యాభ్యాసం పూర్తి చేసి, అన్ని మతాలు, వర్గాల ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉన్నానని తెలిపారు. తన పరిశోధనా పత్రాలను అనేక మంది హిందూ సోదరులతో పాటు వివిధ వర్గాల ప్రముఖులకు చూపించగా వారు అభినందించారని చెప్పారు. అయితే తనపై అసత్య ప్రచారం చేసి పేరు ప్రతిష్టలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నేను ఏ ఒక్క మతానికీ, వర్గానికీ చెందిన వ్యక్తిని కాదు. నా దృష్టిలో అన్ని మతాలు సమానమే. ఈ పుస్తకంలో ఎక్కడా మత విద్వేషాలను రెచ్చగొట్టే అంశాలు లేవు. ఖాజీపేట చరిత్రను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో మాత్రమే ఈ రచన చేశాను. ముందుగా పుస్తకాన్ని చదివి, తర్వాతే అభిప్రాయం చెప్పాలని మండల ప్రజలను మనస్ఫూర్తిగా కోరుతున్నాను" అని చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్ తెలిపారు.

## జూలై 28న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కడప:** మాజీ డిప్యూటీ సీఎం, కడప నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఎస్.బి.అంజాద్ బాషా గారు, సీఈసీ సభ్యులు శ్రీ కే. సురేష్ బాబు గారు జూలై 28న నిర్వహించనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ కార్పొరేటర్లు, మాజీ కో–ఆప్షన్ సభ్యులు, డివిజన్ ఇన్‌చార్జులు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.జూలై 28న ఉదయం 9:30 గంటలకు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమయ్యే భారీ నిరసన ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్ రోడ్స్ సర్కిల్ మీదుగా పెద్ద పోస్టాఫీస్ వద్ద ఉన్న వైఎస్సార్ సర్కిల్ వరకు కొనసాగుతుంది. 28న నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా గారు, సీఈసీ సభ్యులు కే. సురేష్ బాబు గారు విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయని నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. 16 నెలలు జైలులో ఉన్నా ప్రజల కోసం పోరాటాన్ని కొనసాగించిన నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అని, రాష్ట్ర హక్కుల కోసం ఢిల్లీలో సైతం ఢీకొని గళమెత్తిన ధైర్యవంతుడైన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ఈ పార్టీకి కొత్త కాదన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని చేరవేసిన ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి వద్దకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు తీవ్ర నిరాశలో ఉన్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.




**ప్రధాన డిమాండ్లు :–**

1) డీఎస్సీ స్కాంపై సీబీఐతో సమగ్ర విచారణ చేపట్టాలి.

2) నీట్ అక్రమాలపై పోరాడుతున్న విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

3) ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

4) ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి.విద్యారంగంలో వరుసగా అక్రమాలు, వివాదాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి మౌనం ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో పూర్తిగా విఫలమైన నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై పోరాడటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతంఢ ప్రజల గొంతుకగా నిలవడం మా బాధ్యత. విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు బలికాకూడదుఢ యువత ఆశయాలను మోసం చేసే ప్రభుత్వాలను ప్రజలు చరిత్రలో నిలదీస్తారు.

ఈ కార్యక్రమంలో రాజుజ సభ్యులు యానాదయ్య గారు, మాజీ డిప్యూటీ మేయర్లు ముంతాజ్ జమాల్ వలి గారు, నిత్యానంద రెడ్డి గారు, ఈస్ట్ జోన్ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వెస్ట్ జోన్ మండల అధ్యక్షులు నాగ మల్లారెడ్డి, నార్త్ జోన్ మండల అధ్యక్షులు బిహెచ్ఇలియాస్, మాజీ కార్పొరేటర్లు,

మాజీ కోఆప్షన్ సభ్యులు,డివిజన్ ఇన్చార్జీలు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలలను కార్యరూపంలోకి తేవాలని కలాం చూపిన మార్గం చిరస్మరణీయం



**ఖాజీపేట, నంది పత్రిక ప్రతినిధి జూలై 27:** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సంస్థ సభ్యుడు, సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి గొప్ప శాస్త్రవేత్త, ఇంజనీర్, 11వ రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా కలలను సాకారం చేసుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన యువతకు ఇచ్చిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. దేశ రక్షణ రంగానికి ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్, ఓబుల్ రెడ్డి, మహబూబ్ బాషా, నాగయ్య తదితరులు పాల్గొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.

## శ్రీ కాళహస్తీశ్వరుని దర్శించుకున్న రెడ్యం కుటుంబం.

**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 27** వై.యస్. జగన్ ముఖ్యమంత్రి కావాలని రెడ్యం కుటుంబం ప్రత్యేక పూజలు. కాళహస్తిలోని శ్రీ కాళహస్తీశ్వరుడు, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని శుభ సోమవారం వేకువజామున వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మీ ప్రసన్న, కుమారుడు రెడ్యం వెంకట సాయి ప్రత్యుష్ రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని... జనరంజకపాలన అందించాలని రెడ్యం కుటుంబం ప్రత్యేకంగా పూజలు చేయించారు.

## డీఎంహెచ్‌వో మరియు టీబీ విభాగంలో నకిలీ ఉద్యోగుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



### 21 మంది ఉద్యోగుల విద్యార్హత సర్టిఫికెట్లను సంబంధిత యూనివర్సిటీలకు పంపించి పునఃపరిశీలన చేయాలి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్


కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు క్షయ నియంత్రణ (టీబీ) విభాగంలో నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.సోమవారం కడప కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఎంహెచ్ఓ కార్యాలయ ాూా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అయన మాట్లాడుతూ....ఈ వ్యవహారంపై అప్పట్లో అసిస్టెంట్ డైరెక్టర్ మస్తాన్ సమగ్ర విచారణ నిర్వహించి, అనుమానాస్పదంగా ఉన్న ఉద్యోగుల విద్యార్హత సర్టిఫికెట్లను సంబంధిత యూనివర్సిటీలు మరియు విద్యాసంస్థలకు పంపించి పునఃపరిశీలన చేయాలని స్పష్టమైన నివేదిక సమర్పించినప్పటికీ, అప్పటి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమని ఆయన విమర్శించారు. ప్రస్తుతం అయినా జిల్లా యంత్రాంగం ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకొని, ఆరోపణలు ఎదుర్కొంటున్న 21 మంది ఉద్యోగుల విద్యార్హత సర్టిఫికెట్లను ఆయా యూనివర్సిటీలు, బోర్డులు మరియు విద్యాసంస్థలకు పంపించి వాటి ప్రామాణికతను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో నకిలీ సర్టిఫికెట్లకు ఎలాంటి స్థానం ఉండకూడదని, అర్హత కలిగిన నిరుద్యోగ యువత అవకాశాలను అక్రమంగా కొందరు దోచుకుంటే అది సామాజిక న్యాయానికి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఇలాంటి వ్యవహారాలను ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించరాదని పేర్కొన్నారు.విచారణలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు తేలితే సంబంధిత ఉద్యోగులను వెంటనే విధుల నుండి తొలగించి, వారి నియామకాలకు సహకరించిన అధికారులు, మధ్యవర్తులు మరియు ఇతర బాధ్యులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గతంలో సమర్పించిన విచారణ నివేదికను ప్రజలకు వెల్లడించి, దానిపై ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. ఈ వ్యవహారంలో ఎవరు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా వారిని చట్టం ముందు నిలబెట్టాలని, ప్రజా వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టేందుకు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలు, నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాల వంటి అంశాలను ఏఐవైఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ అంశంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ఏఐవైఎఫ్ సిద్ధంగా ఉంటుందని పెద్దులపల్లి ప్రభాకర్ హెచ్చరించారు.



## ఇఇ అన్నా రెడ్డి విజయ్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చేయాలని

### జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసిన సిఐటియు నాయకత్వం



కడప కార్పొరేషన్ లో కొందరి కార్మికులను పని గట్టుకొని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, మానసికంగా అవమానకరంగా మాట్లాడుతున్న మున్సిపల్ ఇంజనీర్ అన్నా రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి పై విచారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి డాక్టర్ నిధి మీనా గారికి వినతిపత్రం అందజేశారు . ముఖ్యంగా నగరంలో కార్మికులను మాట్లాడని పదజాలంతో దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల పేరుతో కొందరిని పక్కన పెడుతుండడం దుర్మార్గమని తెలిపారు.అనేకసార్లు జిల్లా కలెక్టర్ గారికి, జాయింట్ కలెక్టర్ గారికి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గతం లో కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేసిన భావన గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అని తెలిపారు గతంలో ఎన్ ఎం వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేశారని గుర్తు చేశారు .ప్రస్తుతం ఆర్థిక బలం, ధన బలం తో శాసించే స్థాయిలో ఉన్నారని ఆరోపించారు. వర్క్ ఇన్స్పెక్టర్ గా ఉన్నప్పటి నుంచి ప్రస్తుతం మున్సిపల్ ఇంజనీరుగా ఉన్న పరిస్థితి చూస్తే మాట్లాడే తీరు అసభ్యకరంగా ఉన్నదని తెలిపారు. గతంలో కడప కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కొందరు ప్రజా ప్రతినిధులు లేవనెత్తారని గుర్తు చేశారు .ఇలాంటి మున్సిపల్ ఇంజనీర్ అన్నా రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి పై విచారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు .లేకపోతే కార్పొరేషన్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. అప్పటికి పరిష్కారం కాకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉదయ్ అభి లు ఉన్నారు

మంగళవారం 28 - 07 -2026

## విద్యార్థులకు స్టడీ చైర్లు మరియు స్టడీ ప్యాడ్ లు పంపిణీ



**మర్రిపాడు జులై 27నంది పత్రిక :** మర్రిపాడు మండలం కంపసముద్రం ఉన్నత పాఠశాల కు చెందిన 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ సమయంలో వారు పడుతున్న ఇబ్బందులను గమనించి,గ్రామానికి చెందిన మల్లు శ్రీనివాసులు రెడ్డి 35 వేల రూపాయల విలువ గల 28 స్టడీ చైర్లు మరియు 28 స్టడీ ప్యాడ్ లను బహూకరించారు.వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కండ్లకూడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పేపర్ లీక్ వలన చనిపోయిన విద్యార్థులకు సిపిఐ ఘన నివాళి





### మృతి చెందిన ప్రతి విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి సిపిఐ

**బద్వేల్ 27నంది పత్రిక :** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమ చారిత్రాత్మక విజయం.ఈ విజయం బీజేపీ అహంకారానికి పరాజయం,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ వారి బృందంతో అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ సోమవారం సిపిఐ ఏరియా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, చనిపోయిన విద్యార్థులకు నివాళు లర్పించి, అనంతరం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటాల్లో యువత భాగస్వాములు కావాలి బద్వేలు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులకు, యువతకు నిరంతర పోరాటం, త్యాగాలతో విద్యార్థి ఉద్యమం సాధించిన చారిత్రాత్మక విజయమని సీపీఐ నాయకులు అన్నారు.. విద్యార్థులపై దాడులకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు లో భాగంగా, పరీక్షా విధానంలో అవినీతి, పేపర్ లీక్‌ల కారణంగా ప్రాణాలు కోల్పోయిన 21 మంది విద్యార్థులకు ముందుగా నివాళులు అర్పించారు. మరణం విద్యా వ్యవస్థలోని లోపాలను కళ్ళకు కట్టిందని, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మౌనం పాటించారు. విద్యార్థుల విజయం బీజేపీ ప్రభుత్వ అహంకారానికి పరాజయాన్ని సూచిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని పునరుద్ధరించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని వారు అభివర్ణించారు. పాలకులు ఇకనైనా విద్యార్థుల ఆకాంక్షలను గుర్తించాలని హెచ్చరించారు. పేపర్ లీకేజీలు, పరీక్షల్లో అవకతవకలకు పాల్పడే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి, కఠిన కారాగార శిక్ష పడేలా చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ అనేది దేశ భవిష్యత్తుకు పునాదని, కేవలం రాజకీయ మార్పులతోనే కాకుండా, వ్యవస్థాగతమైన పారదర్శకత , కఠినమైన నిబంధనలతో మాత్రమే విద్యార్థుల భవిష్యత్తును కాపాడగలమని వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థి సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని, ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు క్షేత్రస్థాయిలో మార్పులకు శ్రీకారం చుట్టాలని కోరారు. దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తున్న బీజేపీ ప్రభుత్వ దుష్పరిపాలన అంతానికి సమయం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన 'సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం' అనే పునాదులను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనలో విఫలమై, ఉన్న వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం, విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేయడం, అవినీతికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని మండి పడ్డారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని, ప్రభుత్వం చేస్తున్న తప్పులను, రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 'ప్రశ్నించే తత్త్వం' యువత ఆయుధంగా మార్చాలని పిలుపు నిచ్చారు. పోరాటం కేవలం మీ కోసం కాదని, రాబోయే తరాల కోసమని వెల్లడించారు. నియంతృత్వ పోకడలను అడ్డుకుని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఈ చారిత్రక బాధ్యతలో ప్రతి యువతీ యువకుడు భాగస్వామి కావాలని, అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండటం కూడా అన్యాయమే అవుతుందని, గళమెత్తండి! నిలదీయండి! రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలు, ఏరియా సహాయ కార్యదర్శులు ఇమ్మానియేల్, పివి రమణ, పడిగే వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు రవికుమార్, పి నాగరాజు,సునీల్, గూడూరు పెంచలయ్య, నరసింహ, నాగేష్, సనమాల చెన్నయ్య, ఓబులేసు, సుబ్బారెడ్డి, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

## రేపు సి.ఈ.డి.యం నూతన కార్యాలయం ప్రారంభం

### మైనారిటీ యువత సాధికారతే లక్ష్యం

### మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి, జులై 27. నంది పత్రిక:** సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) - ఏపీ నూతన కార్యాలయ ప్రాంగణం ను మంగళగిరిలోని వడ్డేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్నది. సి ఈ డి యం నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై బుధవారం(29వ తేది) ప్రారంభిస్తారు. రాష్ట్రం లోని మైనారిటీ యువత ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి ఆకాంక్షలను విజయాలుగా మార్చడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) - ఏపీ సేవలు అందించడం జరుగుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిఈడియం ప్రధాన కార్యాలయాన్ని అన్ని రకాల మౌళిక సదుపాయాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1994లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ప్రారంభమైన సిఈడియం- ఏపీ అంచలంచెలుగా ఎదిగి మైనారిటీల యువత అభివృద్ధిలో ముఖ్యమైన భాగస్వామ్య భూమిక పోషిస్తున్నదని అన్నారు. ప్రస్తుతం స్మార్ట్ తరగతులు, డిజిటల్ లైబ్రరీ, స్టూడియో సౌలభ్యాలు, సిఈడియం యాప్ తో ఆధునిక సంస్థగా రూపాంతరం చెందిందన్నారు. యు పీ ఎస్ సి,ఏ పీ పీ ఎస్ సి,డి ఎస్ సి , నీట్ తదితర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తూ మైనారిటీ యువత విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మార్గదర్శిగా సి ఈ డి యం మారిందని మంత్రిఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డి ఎస్ సి లో 152 మంది,ఏ పీ పీ ఎస్ సి , పోలీస్ , టెట్ లలో అనేకమంది విజయం సాధించారన్నారు. 2025- 2026 ఎస్ ఎస్ సి ఉర్దూ మీడియం లో 87 శాతం ఉత్తీర్ణత ఫలితాలు వచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన ప్రణాళికతతో ముందుకు సాగుతున్నదని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం

### టీడీపీ లేదా జేడీయూకి విద్యాశాఖ ఇవ్వాలి...

### విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**నంద్యాల ప్రతినిధి. జూలై 27 . (నంది పత్రిక ):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత నిరంతర పోరాటాలు, త్యాగాలతో సాధించిన చారిత్రాత్మక ప్రజాస్వామ్య విజయమని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పేర్కొన్నారు. ఈ విజయం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అహంకారానికి లభించిన పరాజయమని వ్యాఖ్యానించారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల ఆత్మశాంతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ గత 12 ఏళ్ల మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలకు ఈ రాజీనామా చెంపపెట్టు అని విమర్శించారు. విద్యా వ్యవస్థ అనేది దేశ భవిష్యత్తుకు పునాది అని, కేవలం రాజకీయ మార్పులతోనే కాకుండా పారదర్శకత, కఠినమైన నిబంధనలతో మాత్రమే విద్యార్థుల భవిష్యత్తును కాపాడగలమని చెప్పారు. కేంద్ర విద్యాశాఖను బీజేపీకి కాకుండా లౌకిక భాగస్వామ్య పక్షాలైన టీడీపీ లేదా జేడీయూలకు కేటాయించాలని, విద్యా వ్యవస్థ కాషాయీకరణకు దారితీసే 'నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (నెప్-2020)'ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవేశ పరీక్షల విధానంలో అవకతవకలకు కారణమవుతున్న నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని, అక్రమాలకు పాల్పడే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించేలా చట్టాలు చేయాలని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీల వల్ల బలైపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం అందజేయడంతో పాటు, హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ, విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ వైపు నెడుతున్న నిరంకుశ విధానాలపై యువత గళమెత్తి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ. ధనుంజయుడు, డి. శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ .సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆర్. సామేలు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. పి రాజు సిరివెళ్ల కార్యదర్శి మధు. సిపిఐ నాయకులు బుక్కాపురం రాజా.తదితర నాయకులు పాల్గొన్నారు.




## నగరపాలక సంస్థకు 36 వినతులు.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .

**తిరుపతి బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 16 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 20 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా సంజీవయ్య కాలనీలో ఇంటి ముందు ప్రమాధకరంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని, పట్నాల్ వీధిలో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, ఎస్.ఎల్.వి నగర్ నందు మా ఇంటి పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా, సెట్ బ్యాక్ వంటివి లేకుండా నాలుగు అంతస్థుల భవనం నిర్మిస్తుండడం వలన ఇబ్బందిగా ఉందని, కొత్తపల్లి నందు నూతనగా కాలువలు, తాతయ్య గుంట గంగమ్మ గుడి ఎదురుగా తోపుడు బండ్లు పెట్టడం వలన ఇబ్బందిగా ఉందని, కొరమేనుగుంట నందు రోడ్లు వేసి పేద దిబ్బలు వంటివి తొలగింపు చర్యలు చేపట్టాలని, మహిళా యూనివర్సిటీ వద్ద తెలుగుగంగ పైప్ లైన్ లీకేజీ అరికట్టాలని, గాజు వీధి, లక్ష్మీపురం లలో రోడ్డు గుంతలు పూడ్చాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవిన్యూ ఆఫీసర్ రవి, డి.ఈ.లు ఏసీపీ మూర్తి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం





### - ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామీణ ప్రాంతంలను అభివృద్ధి చేయడం టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు సోమవారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో టిడిపి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధిని , పథకాలను ప్రజల తెలుపుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. అవ్వ తాతలకు ఒకేసారి పెన్షన్ పెంచమన్నారు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించమన్నారు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఇంట్లో ఎంత మంది పిల్లలున్న అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేసామన్నారు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి ప్రజల్లోనే ఉంటూ ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడం జరిగింది అన్నారు. ప్రతి పల్లెలో సీసీ రోడ్లు ఏర్పాటు చేశామన్నారు అనంతరం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పలువురికి అందజేశారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వసతులపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిశుభ్రత విద్యార్థులకు సరిపడా వసతులను ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎలాంటి చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్, నారపరెడ్డి, తహసిల్దార్ ఉమారాణి డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, శర్మ, మండల వ్యవసాయ అధికారి అమీ రున్నిసా బేగం పిఆర్ఏఈ మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ ఏపీవో విమలమ్మ నందికొట్కూరు అబ్జర్వర్, వెంకట శివుడు, కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ క్రిష్ణా భాయి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్,మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్ టిడిపి నాయకులు జిఎండి రఫీ, నారాయణ, జఫ్రుల్లా, శివారెడ్డి, రామిరెడ్డి, సుధాకర్, రమణ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు



నంది పత్రిక

మంగళవారం 28 - 07 -2026

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి





### ఫిర్యాదుదారుల సంతృప్తే అధికారుల పనితీరుకు కొలమానం

### పిజిఆర్ఎస్ కు 404 ప్రజా దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):-** ప్రజల నుంచి అందుతున్న పీజీఆర్ఎస్ అర్జీలను కేవలం ఆన్‌లైన్‌లో నమోదు చేసి ముగించడం కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులతో వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటి వెలుపల పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్లు, క్యూ ఆర్ కోడ్‌లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అర్జీదారులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయం తెలియజేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఫీడ్‌బ్యాక్ ప్రశ్నావళిలో అధికారి ప్రవర్తన, మర్యాద, నిబంధనల ప్రకారం వ్యవహరించారా, ఎలాంటి బెదిరింపులు లేదా అవినీతికి పాల్పడలేదా, సరైన సమాచారం, ఎండోర్స్‌మెంట్ ఇచ్చారా, సమస్య పరిష్కారంపై ఎంత మేర సంతృప్తి చెందారనే అంశాలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీలను యాంత్రికంగా క్లోజ్ చేయకుండా బాధితుడి స్థానంలో నిలబడి సానుభూతితో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారం చేసే క్రమంలో జాప్యం వహించకుండా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లేంత వరకూ ఎదురుచూడకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ-ఓపెన్ అయిన పిటిషన్ల విషయంలో అధికారులు కేవలం నివేదికలు సమర్పించడం కాకుండా, ఫిర్యాదుదారులను నేరుగా పిలిపించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ, సబ్‌డివిజన్, ఆక్రమణలు వంటి సంక్లిష్ట సమస్యలను విడివిడిగా విశ్లేషించి దశలవారీగా పరిష్కరించాలని తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 199 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 199 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 4, అడంగల్ సవరణలకు సంబంధించినవి 13, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 25, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 50, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 43, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 54, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 10గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) బనగానపల్లె మండలానికి చెందిన ఎస్.ఎం. బాషా తాను భారత సైన్యంలో సేవలందించినందుకు గాను ప్రభుత్వం 2012లో గులాం అలియాబాద్ గ్రామ పరిధిలోని సర్వే నెం.171/1లో 3.68 సెంట్లు, సర్వే నెం.175/3లో 2.08 సెంట్ల వ్యవసాయ భూమిని కేటాయించిందని తెలిపారు. అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటున్నానని, అయితే తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నించగా ఆ భూమి 22-ఎ నిషేధ జాబితాలో ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. కావున సదరు భూమిని 22-ఎ నిషేధ జాబితా నుంచి తొలగించి, ఎన్‌ఓసీ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

2)పాములపాడు మండలం చెల్లిమిల్ల గ్రామానికి చెందిన జె. విజయమ్మ చెల్లిమిల్ల గ్రామ పొలిమేరలోని సర్వే నెం.145/ఎ1లో 1.98 సెంట్ల వ్యవసాయ భూమిని తాము సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే తమకు తెలియకుండా ఆ భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేశారని పేర్కొంటూ, దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు.

3)రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఖానాల పుల్లయ్య తనకు సర్వే నెం.615/2ఎలో 4 ఎకరాల పట్టా భూమి ఉందని తెలిపారు. అయితే సదరు భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని పేర్కొంటూ, ప్రభుత్వ భూముల జాబితా నుంచి తొలగించి పట్టా భూమిగా నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఏఎంసీ వైస్ చెర్మన్ సాదుల పవన్ కుమార్






**నంగునూర్, జూలై 27,** నంగునూరు రైతు వేదికలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఏర్పాటు చేసిన విత్తనల మేళాను నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్,సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందని అందువల్ల రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు అన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండల రైతులు, విత్తన డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# థాయిలాండ్ ఇంటర్న్ షిప్ కు ఆర్జీఎం విద్యార్థుల ఎంపిక..!



**పాణ్యం, జూలై, 27 . నంది పత్రిక:** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు థాయిలాండ్ లోని ఏఐటి ప్రతిష్టాత్మక ఇంటర్న్ షిప్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏఐసిటిఈ ఎడ్యు సిల్స్ సంయుక్తంగా నిర్వహించిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో నెగ్గి గ్రామీణ నేపథ్యం ఉన్న ఆరు మంది ప్రతిభావంతులైన విద్యార్థులు జి.మహేంద్ర నాథ్ రెడ్డి (సిఎస్సి), ఎస్ అబ్దుల్ కలాం (సివిల్) ఎస్.మెహేక్ అంజుమ్ (ఈ సిఈ), జి.నిత్యశ్రీ (సిఎస్ఈ డేటా సైన్స్), ఎం అమర్ (సి ఎస్ఈ, ఏఐఎంఎల్), సోముల నాగవర్ధన్ రెడ్డి(మెకానికల్)లో థాయిలాండ్ లోని బ్యాంకాక్ లో గల ప్రపంచ ప్రఖ్యాత ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏఐటి) లో ఇంటర్న్ షిప్ కు ఎంపికయ్యారన్నారు. ఈ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం ఈనెల 27 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఎంతో కీలకమవుతుందన్నారు. ఏఐటి శిక్షణ ద్వారా విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా గ్లోబల్ ప్రాజెక్టులు, లైవ్ వర్కింగ్ ఎన్విరాన్మెంట్ పై ప్రత్యక్ష అనుభవాన్ని సాధిస్తారన్నారు. అత్యాధునిక సాంకేతికతలపై పట్టు సాధిస్తారన్నారు. ఉత్తమ ఉద్యోగ అవకాశాలు పొందడమే గాక సాఫ్ట్ సిల్స్ సంస్కృతులపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.శాంతి రాముడు, ఎండి శివరాం కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, హెచ్ ఓ డి డాక్టర్ సుబ్బారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో ఎన్‌పీటీఈఎల్ అవగాహన కార్యక్రమం




**నంద్యాల, జూలై 27. నంది పత్రిక:**నంద్యాలలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) లోని ఎ లక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ఐఈఈఈ మైక్రోవేవ్ థియరీ టెక్నాలజీ సొసైటీ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ఆధ్వర్యంలో "ఎన్‌పీటీఈఎల్ ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా అభ్యాసంలో పరివర్తన" అనే అంశంపై 2026 జూలై 27, సోమవారం ×× బి.టెక్ ఈసీఈ విద్యార్థుల కోసం ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పీటీఈఎల్ , ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. మహమ్మద్ ఇలియాస్ వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు. ఆయన ఎన్‌పీటీఈఎల్ మరియు స్వయం ఆన్‌లైన్ కోర్సుల ప్రాముఖ్యత, నమోదు విధానం, పరీక్షా విధానం, సర్టిఫికేషన్ ప్రమాణాలు, ఫీజు రాయితీ అవకాశాలు, అలాగే విద్యా మరియు ఉద్యోగ పరంగా ఎన్‌పీటీఈఎల్ సర్టిఫికెట్ల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సుల్లో చురుకుగా పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలనుపెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా. యం. వి. సుబ్రహ్మణ్యం , ఈసీఈ విభాగాధిపతి డా. వై . మల్లికార్జున రావు మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులు ఎన్‌పీటీఈఎల్ కోర్సులను సద్వినియోగం చేసుకొని విద్యా మరియు వృత్తి పరంగా ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# అమృత్ 2.0 పథకంతో

## నంద్యాల తాగునీటి రంగానికి కొత్త ఊపిరి



### రూ.211 కోట్లతో మూడు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నంద్యాల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర మౌలిక వసతుల కల్పన

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్

**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):-** అమృత్ 2.0 పథకం ద్వారా నంద్యాల పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మహానంది రోడ్డులోని హెడ్ వాటర్ వర్క్స్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింద రూ.38.75 కోట్ల వ్యయంతో 16 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మించనున్న సమగ్ర తాగునీటి శుద్ధి కర్మాగారం నిర్మాణ పనులకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో అమృత్ 2.0 పథకం ద్వారా నంద్యాల పట్టణానికి అత్యంత కీలకమైన తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1.7 టీఎంసీల నీటి నిల్వ ఉండటంతో భూగర్భ జలాలు కొంత మేర రీచార్జ్ అవుతున్నాయని తెలిపారు. అయితే ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో నీటి కొరత పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. జిల్లాలో భూగర్భ జలాల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేసినందుకు గాను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమంలో నంద్యాల జిల్లాను ప్రశంసించడం జిల్లాకు గర్వకారణమన్నారు. అదే సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కృషిని ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించడం జిల్లా యంత్రాంగం సమిష్టి పనితీరుకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపుగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సూపర్ సిక్స్" పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మంత్రి చేతుల మీదుగా నంద్యాల నియోజకవర్గంలో మొత్తం రూ.211 కోట్ల అంచనా వ్యయంతో మూడు ప్రధాన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.3.50 కోట్లతో చిన్న చెరువు పునరుజ్జీవన ప్రాజెక్టు, రూ.169.67 కోట్లతో 32 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగు నీటి శుద్ధి కర్మాగారం , రూ.38.75 కోట్లతో 16 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మంచి నీటి శుద్ధి కర్మాగారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయిన అనంతరం నంద్యాల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో తాగునీటి సమస్య లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే మురుగు నీటిని శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి పర్యావరణానికి అనుకూలంగా విడుదల చేయడం ద్వారా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. చిన్న చెరువు పునరుజ్జీవనంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెరిగి నీటి వనరులు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఇంజనీరింగ్ శాఖల సమన్వయంతో ఈ మూడు ప్రాజెక్టులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అలాగే ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా దేవస్థానంలో అఖండ నామావళి

**కర్నూలు ప్రతినిధి. జూలై 27 . (నంది పత్రిక ):**గురుపౌర్ణిమ సందర్భంగా కర్నూలు దక్షిణ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు 7 రోజులు ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అఖండ నామావళి నిర్వహించినట్లు దేవస్థాన ప్రధాన కార్యదర్శి మహాబలేశ్ సజ్జనార్ తెలిపారు.6 వ రోజు నామావళికి కర్నూలు చుట్టుపక్కల గ్రామాలైన పెద్ద తాండ్రపాడు గ్రామ భజన మండలి వారు,బస్తిపాడు గ్రామ భజన మండలి వారు లద్దగిరి గ్రామ భజన మండలి వారు పులగుమ్మి గ్రామ భజన మండలి వారు మరియు బొంకూరు భజన మండలి వారు 5 భజన బృందాలు ఈ అఖండ నామంలో పాల్గొన్నారు.



## వెలుగోడు ఫారెస్ట్ అధికారుల అక్రమ నిర్బంధం: నిబంధనలకు తిలోదకాలు!

**వెలుగోడు జులై 27 (నంది పత్రిక):** ఆదివారం సాయంత్రం పెద్ద మల్లాలమ్మ చెరువులో చేపలు పట్టుకుంటున్న ఇద్దరు మత్స్యకారులను ఆత్మకూరు డిఎఫ్ఓ ఆదేశాల మేరకు ఫారెస్ట్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అయితే, అదుపులోకి తీసుకున్న వారిని నిబంధనలకు విరుద్ధంగా రేంజ్ ఆఫీస్‌లోనే బంధించి, రాత్రంతా బయట తాళాలు వేసి వెళ్లడం తీవ్ర కలకలం రేపుతోంది.

**కేసు నమోదు లేదు... విడుదల లేదు!** అదుపులోకి తీసుకుని గంటలు గడుస్తున్నా మత్స్యకారులపై ఇప్పటివరకు ఎలాంటి కేసు ఫైల్ చేయలేదు. పోనీ వారిని విడుదల చేశారా అంటే అదీ లేదు. నిర్బంధించిన వారిలో ఒక 15 సంవత్సరాల బాలుడు కూడా ఉండడం గమనార్హం. ఒక మైనర్ బాలుడిని, మరొక మత్స్యకారుడిని చట్ట విరుద్ధంగా ఇలా బంధించి ఉంచడంపై స్థానికులు, మత్స్యకార సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**చట్టం ఏం చెప్తోంది?** చట్ట ప్రకారం ఎవరినైనా అదుపులోకి తీసుకుంటే 24 గంటల లోపు సంబంధిత కోర్టులో హాజరుపరచాల్సి ఉంటుంది. ఒకవేళ కేసు నమోదు చేస్తే బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నా, సోమవారం కోర్టులో హాజరుపరచకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు.

**మామూళ్లు తీసుకుని.. ఇప్పుడు బంధించి!** అటవీశాఖలోని కొందరు సిబ్బంది మత్స్యకారుల వద్ద డబ్బులు (మామూళ్లు) తీసుకుని పెద్ద మల్లాలమ్మ చెరువులో చేపలు పట్టుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనుమతి ఇచ్చి, తీరా వారు చేపలు పట్టుకుంటుంటే ఇలా అదుపులోకి తీసుకుని బంధించడం అధికారుల అక్రమ విధానాలకు నిదర్శనమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మంగళవారం వరకు నిర్బంధమేనా?** ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ మంగళవారం వచ్చేవరకు వారిని అక్కడే బంధించి ఉంచుతామని ఫారెస్ట్ సిబ్బంది సమాధానం చెప్పడం గమనార్హం. అధికార బలంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, మైనర్ బాలుడితో సహా ఇద్దరిని అక్రమంగా నిర్బంధించిన ఫారెస్ట్ అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మత్స్యకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## లైబ్రరీ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ప్రతి నెలా సెస్ నిధులు క్రమం తప్పకుండా జమ చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):–** జిల్లాలోని ప్రజా గ్రంథాలయాల నిర్వహణ, గ్రంథాలయ ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లైబ్రరీ సెస్ నిధులు సకాలంలో జమ కాకపోవడం వల్ల గ్రంథాలయ ఉద్యోగులకు జీతాలు, పదవీ విరమణ పొందిన సిబ్బందికి పెన్షన్లు చెల్లించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గ్రంథాలయ సెస్ బకాయిలను ప్రతి నెలా క్రమం తప్పకుండా జమ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీల నుంచి ప్రజా గ్రంథాలయాలకు ఇంకా రూ.5.08 కోట్ల లైబ్రరీ సెస్ బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీల నుంచి రూ.1.31 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండగా, జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు కలిపి మొత్తం రూ.6.39 కోట్ల సెస్ బకాయిలు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. నంద్యాల మున్సిపాలిటీ నుంచి రూ.2.99 కోట్లు, నందికొట్కూరు నుంచి రూ.1.39 కోట్లు, ఆత్మకూరు నుంచి రూ.57 లక్షలు, ఆళ్లగడ్డ నుంచి రూ.14 లక్షలు, బేతంచెర్ల నుంచి రూ.6.19 లక్షలు బకాయిలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు లైబ్రరీ సెస్‌కు సంబంధించిన ఫైళ్లను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రాసెస్ చేసి, సంబంధిత గ్రంథాలయ ఖాతాలకు నిధులను జమ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతి నెలకు సంబంధించిన సెస్‌ను అదే నెలలో తప్పనిసరిగా విడుదల చేసి, బకాయిలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నెల నుంచి ఇప్పటివరకు రూ.2.48 కోట్ల రూపాయల లైబ్రరీ సెస్‌ను విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## జలధార విజయానికి కృషి చేసిన అధికార బృందానికి కలెక్టర్ అభినందనలు

### ప్రధాని ప్రశంసలు సమిష్టి కృషికి దక్కిన గౌరవం

### జల సంరక్షణలో నంద్యాల ఆదర్శం.. అధికారులను అభినందించిన కలెక్టర్

### రూ.1 కోటి అవార్డు లక్ష్యంగా మరింత సమిష్టి కృషి చేయాలి : కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):–** జల సంరక్షణలో నంద్యాల జిల్లా సాధించిన విశిష్ట విజయానికి కృషి చేసిన జలదార బృందాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో “క్యాచ్ ది రైన్“ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పనితీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రశంసించడంపై సంబంధిత అధికారులు కలెక్టర్ ను అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన డీడబ్ల్యూఎంఏ పీడీ సూర్య నారాయణ, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, వాటర్ రిసోర్సెస్ ఎస్ఈ శంకర్ రెడ్డి , గ్రౌండ్ వాటర్ డీడీ రఘురామ్ తో పాటు సంబంధిత అధికారులను కలెక్టర్, ఆర్డీఓ విశ్వనాధ్, జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కృషికి మన్ కీ బాత్ కార్యక్రమంలో గుర్తింపు లభించడం తనకు ఇది నాలుగోసారి కావడం విశేషమన్నారు. గతంలో విజయనగరం జిల్లాలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా రికార్డు స్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణం, “చిట్టి గురువులు“ పేరుతో వయోజన అక్షరాస్యతకు చేపట్టిన వినూత్న కార్యక్రమం, వయోజన విద్య కోసం ప్రత్యేక పాఠ్యపుస్తకం రూపొందించడం వంటి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. జలధార కార్యక్రమంలో అవార్డు కోసం కాకుండా ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేసినప్పటికీ, దేశంలోని 802 జిల్లాల్లో 21వ స్థానం, దక్షిణ భారత జోన్‌లో 10వ స్థానం, రాష్ట్రంలో 4వ స్థానం సాధించడం గర్వకారణమన్నారు. దేశంలో ప్రస్తుతం టాప్–50లో ఉన్నందున రూ.25 లక్షల అవార్డు వచ్చే అవకాశముందని, అయితే అందరూ ఇదే స్ఫూర్తితో మరింత కృషి చేసి దక్షిణ జోన్‌లో అగ్రస్థానాన్ని సాధించి రూ.1 కోటి అవార్డును నంద్యాల జిల్లాకు తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ లీలావతి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పనాధికారి సోమశివారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఛాంబర్‌లో జలధార బృందం అధికారులు ఆయనను కలిసి శాలువా, మొమెంటో తో అభినందనలు తెలిపారు.




## ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

### వరి, మొక్కజొన్నకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి

### పంటల బీమా నమోదు, జల్లి సాగు విధానంపై విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):–** ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వాతావరణ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా, ఆ తర్వాత 15 నుంచి 20 రోజుల పాటు పొడి వాతావరణం, అధిక ఉష్ణోగ్రతలు కొనసాగే పరిస్థితులు ఉండే అవకాశమున్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు మరింత తగ్గిపోవడంతో తాగునీటి సరఫరా, పశువులకు నీరు, పచ్చిమేత అందుబాటుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత ఆందోళనకర స్థాయిలో ఉన్న నేపథ్యంలో నీటి వినియోగంలో ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న వరి, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయకుండా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాటికి బదులుగా తక్కువ తేమతో సాగు చేయగల కంది, మినుము, పెసర, బాజ్రా (సజ్జ), కొర్రలు, ఆముదం, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో సంప్రదించి, నేల స్వభావాన్ని శాస్త్రీయంగా పరిశీలించిన అనంతరం మండలాల వారీగా అనువైన ప్రత్యామ్నాయ పంటల వివరాలతో కూడిన కరపత్రాలను కూడా రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ తెలిపారు. పంటల బీమా నమోదు గడువు జులై 31 వరకు ఉన్నందున అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను ఎదుర్కోవడంలో పంటల బీమా రైతులకు కీలక భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా సాధారణ పంటల సాగుకు అనుకూల పరిస్థితులు లేకపోతే ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ విధానంలో సుమారు 30 రకాల విత్తనాలతో కూడిన ప్రత్యేక విత్తన ప్యాకెట్లను జల్లి సాగు చేయడం ద్వారా పశువులకు అవసరమైన మేత లభించడంతో పాటు భూమి తేమను కూడా పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. రెవెన్యూ, వ్యవసాయం, జలవనరులు, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రైతులకు శాస్త్రీయ సలహాలు, అవసరమైన మార్గదర్శకాలు, పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, అధికారుల సూచనలు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను అనుసరించి పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.




## తాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

### నీటి సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు చేపట్టాలి

### పనితీరు సూచికలు, ఇగోట్ కోర్సులు, ‘మన మిత్ర‘ వినియోగంలో పురోగతి సాధించాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):–** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు తగిన తాగునీటి వసతులు కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యతతో అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో సర్పంచులు లేని నేపథ్యంలో ప్రత్యేక అధికారులే పూర్తి బాధ్యతతో వ్యవహరించి గ్రామాల్లో




తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధులను ముందుగా తాగునీటి సదుపాయాల కల్పనకే వినియోగించాలని, బోర్‌వెల్‌ల ఏర్పాటు, పైప్‌లైన్ మరమ్మతులు, ప్రత్యామ్నాయ నీటి వనరుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నీటి సమస్య కొనసాగుతున్న సమయంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల వంటి ఇతర అభివృద్ధి పనులకు నిధులు వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఉన్న నీటి వనరులు మరో 10, 15 లేదా 30 రోజులకు సరిపోతాయా అనే అంశంపై అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని ఆదేశించారు. నీటి లభ్యతపై ముందస్తు ప్రణాళిక రూపొందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య ఉన్న 42 గ్రామాలకు సంబంధించి ఎస్సీ ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఓ శాఖల ద్వారా చేపట్టే పనులను పరిశీలించి పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తామన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భంలో వెంటనే అమలు చేయడానికి ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక (బి–ప్లాన్) సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి తమ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సిబ్బంది ఇగోట్ ఆన్‌లైన్ శిక్షణా కోర్సులను సకాలంలో పూర్తిచేస్తున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణా కోర్సుల ద్వారా అధికారులు, సిబ్బందికి వివిధ అంశాలపై మెరుగైన అవగాహన పెంపొందడంతో పాటు, ప్రభుత్వ సేవల అమలు మరింత సమర్థవంతంగా సాగి జిల్లా పనితీరు కూడా గణనీయంగా మెరుగుపడుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల (ఖా×ం)కు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రభుత్వ ‘మన మిత్ర‘ వాట్సాప్ గవర్నెన్స్ సేవలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రజలకు చేరవేసి, వాటి వినియోగాన్ని పెంపొందించేలా సమన్వయంతో పనిచేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు.“

## వారం రోజులుగా మురికి నీటి సరఫరా.. రోగాల బారిన పడుతున్న ప్రజలు

### తక్షణమే శుద్ధమైన తాగునీరు అందించాలని స్థానికుల డిమాండ్

**వెలుగోడు, జూలై 27 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని మార్కెట్ ట్యాంక్ పరిధిలోని మదర్ ఖాన్ వీధి, ఆసార్ వీధి తదితర ప్రాంతాలకు గత వారం రోజులుగా దుర్వాసన వెదజల్లే నీరు సరఫరా అవుతుండడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్షిత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ట్యాంక్ నుంచి వస్తున్న నీరు మురికిగా ఉండటంతో పాటు దుర్వాసన



వస్తోందని, తాగడానికి మాత్రమే కాకుండా గృహ అవసరాలకు కూడా పనికిరాని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కలుషిత నీటిని వినియోగించాల్సిన పరిస్థితి కారణంగా మదర్ ఖాన్ వీధి, ఆసార్ వీధి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులతో బాధపడుతున్నారని స్థానికులు పేర్కొన్నారు.

ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి మార్కెట్ ట్యాంక్‌ను పరిశీలించి, నీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధమైన వాటిని అందించడానికి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రజా నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహేశ్వరం పారిశ్రమిక పార్క్‌ను సందర్శించిన సిఎస్

ఈ–సిటీ మహేశ్వరం పారిశ్రామిక పార్కులలో పలు పరిశ్రమలను సి.ఎస్ సంజయ జాజు సందర్శించారు. సి.ఎస్ తో పాటు టి.జి.ఐ.ఐ.సి. స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శశాంకతో పాటు సీనియర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ముందుగా,మెసర్స్ ప్రీమియర్ ఎనర్జీస్ ఫోటోవోల్టాయిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. ఈ–సిటీలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన ఈ సంస్థ సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారీచేస్తోంది. రూ.1,240 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమలో ప్రస్తుతం 1,200 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అనంతరం అవాంటెల్ లిమిటెడ్ పరిశ్రమను సీ.ఎస్ సందర్శించారు. ఈ సంస్థ 4 ఎకరాల విస్తీర్ణంలో ఈ–సిటీలో ఉన్న ఈ పరిశ్రమ హైటెక్ రక్షణ ఎలక్ట్రానిక్స్, శాటిలైట్ పేలోడ్ వ్యవస్థలు, గ్రౌండ్ స్టేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రధానంగా చేపడుతోంది. రూ.59.22 కోట్ల పెట్టుబడితో ఉన్న ఈ సంస్థలో 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మంఖాల్ పారిశ్రామిక పార్క్ ను సందర్శించి, మెసర్స్ చిరిపాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ పరిశ్రమను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు.ఇందులో కోటింగ్, మెటలైజింగ్, స్లిట్టింగ్ మరియు రీసైక్లింగ్ ఉత్పత్తులు జరుగుతాయి. కాగా, తమకు . కేటాయించిన స్థలంలో ఈ చిరిపాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ సంస్థ తన తయారీ యూనిట్‌ను విజయవంతంగా నెలకొల్పి, ప్రాజెక్టుతో పాటు విస్తరణ ప్రాజెక్టును కూడా పూర్తి చేసింది. ప్రస్తుతం ఈ యూనిట్ వాణిజ్య ఉత్పత్తి నిర్వహిస్తూ రూ.284.02 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి కల్పిస్తోంది. అనంతరం, మహేశ్వరం జనరల్ పార్క్ లోని మెసర్స్ విప్రో ఎంటర్‌ప్రైజెస్ (ప్రైవేట్) లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. చివరిగా మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ను సంజయ్

# కూటమి ప్రభుత్వంలో నంద్యాల ప్రగతి పథం





## రూ. 211.92 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

**నంద్యాల సిటీ బ్యూరో జులై 27 ( నంది పత్రిక )** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. నంద్యాల పురపాలక సంఘం పరిధిలో ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో అమృత్ 2.0 (అమృత 2.0) పథకం కింద రూ. 211.92 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూఖ్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి లు శంకుస్థాపనలు మరియు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా శంకుస్థాపన చేసిన ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు:**

**1. 32.0 మీణ మురుగు నీటి శుద్ధి కేంద్రం (హూ) నిర్మాణం:** నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో రూ. 169.67 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 32.0 ఎం.ఎల్.డి మురుగు నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులకు మంత్రి ఫరూక్ భూమిపూజ చేశారు.

**2. చిన్న చెరువు పునరుజ్జీవనం:** పట్టణ పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో చిన్న చెరువు పునరుజ్జీవన పనులకు భూమిపూజ నిర్వహించారు.

**3 . సమగ్ర నీటి సరఫరా అభివృద్ధి పథకం:** పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు రూ. 38.75 కోట్ల అంచనా విలువతో చేపట్టనున్న సమగ్ర నీటి సరఫరా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నంద్యాల పట్టణ రూపురేఖలను మార్చే విధంగా ఈ భారీ ప్రాజెక్టులను నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. నంద్యాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిరంతరం నిధుల కేటాయింపుతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద మంజూరైన ఈ నిధులతో నంద్యాల పట్టణంలో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసేలా మున్సిపల్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించామని తెలిపారు. ఈ భూమిపూజ మరియు శంకుస్థాపన మహోత్సవంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మునియార్ ఖలీల్, ఎమ్మార్వో శ్రీనివాసులు, గుర్రప్ప, కొట్టాల శివ నాగిరెడ్డి , మునగాల విశ్వనాథ్ రెడ్డి, పబ్బతి వేణు , స్వామి నాయక్ , గోవింద నాయుడు, బుగ్గ రాముడు , మిద్దె ఉసేని, చలం బాబు , ఉప్పరి సురేష్ కుమార్ , పల్లె వెంకటసుబ్బయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 120 ఫిర్యాదులు...

### చట్ట పరిదిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా....

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్




**నంద్యాల క్రైం, జూలై27(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 120 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

## '2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం' వెలుగోడులో జోరుగా డోర్ టు డోర్ కార్యక్రమం!



**వెలుగోడు జూలై 27 (నంది పత్రిక):** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరియు శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడులో "2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం" కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని పలు వీధుల్లో డోర్ టు డోర్ (ఇంటింటికీ) ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను వివరించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్, యూనిట్ ఇన్చార్జులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ మద్దెల శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అమీర్ హంజా, సొసైటీ చైర్మన్ మండ్ల శంకర్ రెడ్డి, హై స్కూల్ చైర్మన్ ఖాదర్ బాషా, బూత్ కన్వీనర్లు ముజీబ్, సర్ఫరాజ్ ఖాన్, షాకిర్, రఫీ, రాందాస్, హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా

## అబాండం తాండాలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా 'డోర్ టు డోర్' ప్రచారం



### ఇంటింటికీ తిరిగి సంక్షేమ, అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేసిన మంత్రివర్యులు ఫరూక్

### ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించిన మంత్రివర్యులు ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జులై 27 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నంద్యాల నియోజకవర్గ పరిధిలోని అబాండం తాండా నందు సోమవారం భారీ ఎత్తున 'డోర్ టు డోర్' (ఇంటింటికీ) ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తాండాలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్ళి, అక్కడి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన అపూర్వ సంక్షేమ విజయాలు, మౌలిక వసతుల కల్పన మరియు అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఆయన ప్రజలకు పంపిణీ చేశారు. కరపత్రంలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సూపర్ సిక్స్ హామీలు మరియు రాయలసీమ ప్రగతి ప్రాజెక్టులను మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అర్హులకు నెలనెలా రూ. 4,000 నుండి రూ. 15,000 వరకు పంపిణీ చేస్తున్నామన్నారు. తల్లికి వందనం మరియు దీపం-2 పథకాలు ఇంట్లో ప్రతి విద్యార్థికి రూ. 15,000 మరియు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి మరియు నియామకాలు మెగా డీఎస్సీ ద్వారా 16,000 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని అలాగే 6,000 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. రాయలసీమ ప్రగతి సీమ సాగునీటి ప్రాజెక్టుల కొరకు రూ. 12,484 కోట్లు, కర్నూలులో డ్రోన్ సిటీ, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, కడపలో స్టీల్ ప్లాంట్ మరియు నంద్యాల-కర్నూలు జిల్లాల్లో సోలార్, విండ్ పరిశ్రమల స్థాపన జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు . రాయలసీమ ప్రాంతాన్ని పారిశ్రామికంగా, సాగునీటి పరంగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామన్నారు . గత రెండేళ్లలో నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా కోట్ల రూపాయలతో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్య పనులను చేపట్టాం అని తెలిపారు . ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా తమ ఇళ్లకు అందుతుండటం పట్ల అబాండం తాండా వాసులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ఫరూక్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, స్వామి నాయక్, రమేష్ నాయక్, కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి, మునియార్ ఖలీల్ , మునగాల విశ్వనాథ్ రెడ్డి , ఉప్పరి సురేష్ కుమార్, మిద్దె ఉసేని , గోవింద నాయుడు మరియు స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.





## 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిదిలో యనగండ్ల గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గులదస్తగిరిమాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, టిడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరియు కోడుమూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వడ్డే వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మరియు బెళగల్ మండల టీడీపీ కన్వినర్ చంద్రశేఖర్ ,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జీలు, స్థానిక నాయకులు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నంద్యాలలో జూలై 30న మెగా జాబ్ మేళా

### 16 ప్రముఖ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూలై 27(నంది పత్రిక):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గంలోని పీఎస్సీ & కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నంద్యాలలో ఈ నెల జూలై 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మెగా జాబ్ మేళా, ఇండియా స్కిల్స్ కాంపిటీషన్స్ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ సోమ శివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాలో 16 ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని అభ్యర్థుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. స్నైడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్, పిట్టి ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఏథర్, కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హిల్టన్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, టాటా ఎలక్ట్రానిక్స్, ముత్తూట్ మైక్రోఫిన్, అల్లైడ్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్, ఎల్ అండ్ టీ కన్స్ట్రక్షన్, పసిఫిక్ ఇంజినీరింగ్ సర్ఫేసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఎస్‌కే బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్, సుజల పైప్స్, హెటెరో ల్యాబ్స్, ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనడానికి అర్హులని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9182217075, 8297812530 నంబర్లను సంప్రదించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా కూడా సమాచారం పొందవచ్చని తెలిపారు.



# ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ పూర్తి చేశాం సత్రం రామకృష్ణుడు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** వైసిపి హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వారు నేడు పారదర్శకంగా ఉద్యోగాలు భర్తీ చేసిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదం అని సత్రం రామకృష్ణుడు మండిపడ్డారు ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ చేపట్టి వేలాది మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది మా కూటమి ప్రభుత్వం ఏనాడు ఉద్యోగాల గురించి పట్టించుకోని వైసీపీ నేతలు నేడు డీఎస్సీ పై అవాస్తవ ఆరోపణలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం ఇచ్చిన మాట ప్రకారం మెగాడీఎస్సీ ని విజయవంతంగా పూర్తి చేసి విజయవంతంగా పూర్తి చేశాము నిరుద్యోగులు ఈ అపోహలను నమ్మవద్దని సత్రం రామకృష్ణ నేను తెలియజేస్తున్నాను.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 100 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి,పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 100 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) నా కుమార్తెకు అంగన్వాడి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నా అల్లుడి ద్వారా పరిచయమైన పాములపాడు మండలం కు చెందిన సాయినూరు దేవకుమార్ కర్నూలుకు వచ్చి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని అలంపూర్ తాలూకా, రాజోళి గ్రామానికి చెందిన పాపిరెడ్డి ఫిర్యాదు చేశారు. 2) నా కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , ఖడక్ పురకు చెందిన భానుబి ఫిర్యాదు చేశారు.3) 12 ఎకరాల 60 సెంట పొలమును ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని పత్తికొండ మండలం, చిన్నహుల్తి గ్రామానికి చెందిన ప్రసాదమ్మ ఫిర్యాదు చేశారు. 4) పొలం అమ్ముతామని రూ. 8 లక్షలు తీసుకొని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నందవరం మండలం, గురజాల గ్రామానికి చెందిన హనుమంతు ఫిర్యాదు చేశారు. 5) ప్లాట్ కొనుగోలు లో మోసం చేసి రూ. 9 లక్షల 63 వేలు తీసుకున్న వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కర్నూలు , గఫూర్ నగర్ కి చెందిన షమీమ్ భాష ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, ఇస్మాయిల్ , మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్స్ సమస్యలనుపరిష్కరించాలి ::సిపిఐ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** సోమవారం స్పందన కార్యక్రమంలో 11 గంటలకు జిల్లా కలెక్టర్ సిరి కి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి మహేష్,డి శ్రీనివాసరావు డాక్యుమెంట్ రైటర్స్ జిల్లా సంక్షేమ సంఘం నాయకులు సయ్యద్ భాష రామకృష్ణ జిల్లా కలెక్టర్ కలిసిన వారిలో ఉన్నారు వారు మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని కల్లూరు లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర గత 20వ తారీకు నుండి డాక్యుమెంట్ రేటర్స్ రోడ్డున పడే జీవో రద్దు చేయాలని ఆందోళన చేస్తున్నారు వారు బ్రిటిష్ కాలం నాటి నుండి డాక్యుమెంట్ రైటర్ గా పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటూ ఉపాధి పొందుతూ ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన 396 జీవో వారి పాలిట శాపంగా మారింది కావున 396 జీవోని తక్షణమే రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా వారు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలియజేస్తూ వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని సిపిఐ పార్టీగా జిల్లా కలెక్టర్ సిరి ని కోరగా మేడం మాట్లాడుతూ మీ సమస్యలు రాష్ట్ర స్థాయిలో ఉన్నాయి గనుక మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని రాష్ట్ర కేంద్రానికి సంబంధిత అధికారులకు పంపుతానని సిపిఐ నాయకులకు డాక్యుమెంట్ రైటర్స్ కు హామీ ఇచ్చారు .



# ఏ కోడూరులో యూనిట్ ఇన్చార్జి లింగారెడ్డి ఇంటింటా ప్రచారం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 27:** రెండేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో పేద ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాలని బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో కూటమి రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించే భాగంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి లింగారెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే పేద ప్రజలకు 4000 రూపాయల పెన్షన్ అన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క గ్రామంలో కూడా సిమెంటు రోడ్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు. రైతుల సంక్షేమ అంటూ వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పకూడని తప్ప, రైతు సంక్షేమానికి, అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కూటమి ప్రభుత్వం హయాంలోనే అమలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కొరకు రాజకీయాల కతీతంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు మరో మారు ఆశీర్వదించాలని లింగారెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి, కో యూనిట్ ఇన్చార్జి మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివన్న తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బి కోడూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొండమాల చలమయ్య ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల కోసం చేసిన కృషిని వివరిస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చుక్కల భూములకు అసైన్ ల్యాండ్ భూములకు ఇన్సూరెన్సును కట్టించుకోండి

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామ రైతుల చుక్కల భూములుగా మరియు అస్సన్ల్యాండ్ భూముల పంటలకు క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కట్టించుకోవాలని అలాగే గడువు కూడా పెంచాలని ఆగస్టు 15 వరకు డిమాండ్ తో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం , భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, పాల్గొనారు, ఈ సందర్భంగా జగన్నాధం మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ వారు చుక్కలు పెడితే వాటిని ప్రభుత్వాలు కొనసాగిస్తూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. సర్వే నెంబర్లలో ఆన్లైన్లో చూపిస్తున్న కొంతమంది రైతులకు రైతు భరోసా వస్తుంది ఆధార్ కార్డ్ ఆన్లైన్ లో లింకు చూపిస్తున్నాయి, ఫార్మర్ ఐడి కార్డులు కూడా ఉన్నాయి అయినా అధికారులు పోర్టల్ లో అప్లోడ్ కావడం లేదని చెప్పి క్రాప్ ఇన్సూరెన్స్ కట్టించుకోకపోవడం చాలా అన్యాయము రైతులకు చాలా నష్టం చేకూర్చే విధంగా సమయం తక్కువ పెట్టి ఇలా కుంటి సాకులతో కాలయాపన చేస్తూ రైతులకు చాలా ఇబ్బందులు గురిచేస్తుంది కూటమిప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చుక్కల భూములకు అన్ సైడ్ భూములకు ఫార్మర్ ఐడి ఉన్న ప్రతి రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ కట్టించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన వాగ్దానాలనే నెరవేర్చమని అడుగుతున్నాము తప్ప మేమేమి గొంతెమ్మ కోరకలు కోరడం లేదని దేశానికే వెన్నెముకైనటువంటి రైతాంగానే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు మాటలు గొప్ప గా చెప్పడం పబ్లిసిటీ వరకే సరిపోయింది గాని 40 సంవత్సరాల నుంచి తగిలి మండలం బొందిమడగల గ్రామం రైతులు సాగు చేసుకుంటూ ప్రకృతి పై ప్రయాణం తట్టుకొని నిలబడి అప్పుల పాలయ్య కూడా భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు రైతు భరోసా వేస్తుంది నామకమాత్రమే కానీ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ మాత్రమే చేయించుకోవడం లేదు రైతాంగానికి పంట నష్టం అందుకు చాలా ఇబ్బందుల పాలై ఆత్మహత్య చేసుకోవాల్సిన స్థితి కల్పిస్తున్న ఈ ప్రభుత్వాన్ని క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గడువు ఆగస్టు 15 వరకు పెంచాలని విత్తనామేసిన వర్షాలు రాక చాలా ఇబ్బంది పడుతున్నారు రైతన్నకి టైం తక్కువ పెట్టు ఇంకా ఇబ్బంది గురి చేయడము అన్యాయమని రైతులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ క్రాప్ ఇన్సూరెన్స్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గడువు పెంచే విషయము తన చేతిలో లేదని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేస్తూ లేని పక్షంలో రైతులకు కూడా గట్టి రైతు పోరాటం ఉదృతం చేయాల్సిన వస్తుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శిలు సి మహేష్, డి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు, బొంది మడుగులరైతు నాయకులు, ౦ మల్లికార్జున, గుడిసె మద్దిలేటి, బి మద్దిలేటి, రాజేష్ రాముడు శివ శంకరు తెలుగు రంగస్వామి హరికృష్ణ సాంబశివుడు ఆదినారాయణ లక్ష్మన్న తెలుగు చక్రవర్తి చాకలి రామాంజనేయులు జల్ల వెంకట రాముడు శ్రీనివాసులు, సుంకన్న తదిత గ్రామ రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలి... ఎంఈఓ



**చాగలమర్రి జూలై 27 నంది పత్రిక** ప్రభుత్వం సిద్ధం చేసిన మెనూ ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు భోజనం సిద్ధం చేయాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు, ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి న్యాయమతుల్లా సూచించారు. సోమవారం ఆయన నేలంపాడు, గొట్లూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని, మధ్యాహ్న భోజన పథక రికార్డులను పరిశీలించారు. ఎల్ ఈ ఏపీ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ పరిశీలించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిడ్స్ బ్యాగు, సమ దుస్తులు, బూట్లు, టై, బెల్ట్ లతో పాటు పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. తల్లికి వందనం ద్వారా విద్యార్థి హాజరు శాతం పెరిగిందని ప్రధానోపాధ్యాయుడు తెలియజేశారు. ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా తల్లిదండ్రులను చైతన్యం చేయాలన్నారు.

# ఎల్నినోను దృష్టిలో పెట్టుకుని సాగు చేయాలి

**రైతు వేదికల్లో అందుబాటులో నాణ్యమైన విత్తనాలు**

**రైతులకు సూచించిన వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి**

ప్రస్తుతం ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ సూచించారు. ముఖ్యంగా పాడి రైతులు పశుగ్రాస అవసరాల కోసం మేత జొన్న సాగు చేపట్టాలని తెలిపారు. అలాగే నగరానికి సమీప ప్రాంతాల్లోని రైతులు కూరగాయల సాగు చేపట్టడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ డివిజన్ పరిధిలోని ఫరూఖ్నగర్ మండలం వెల్జర్ల గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న విత్తన మేళాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు, వర్షాభావ పరిస్థితులపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతు వేదికల్లో కందులు, పెసలు, మినుములు, కూరగాయల విత్తనాలు, మేత జొన్న విత్తనాలు తదితర నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఈ విత్తన మేళ 29 వరకు రైతులకు అందుబాటులో ఉంటుంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రాంత పరిస్థితులకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అనంతరం వెల్జర్ల గ్రామంలోని వ్యవసాయ పొలాలను సందర్శించిన వ్యవసాయ శాఖ కార్యదర్శి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, స్థానిక అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పేడ రంగు త్రాగడం వల్ల మృతి చెందిన మహిళ



**బేతంచెర్ల ప్రతినిధి (నంది పత్రిక )** బేతంచర్ల మండలం బలపాలపల్లె గ్రామానికి చెందిన తిరుమలి ( 30 సం.లు ) పేడరంగు త్రాగి సోమవారం మృతి చెందింది. మృతురాలి బంధువుల వివరాల మేరకు, కుటుంబ కలహాలతో క్షణి కావేషంతో,పేడరంగు తాగడం వల్ల మహిళ తిరుమలి మృతి చెందిందని, మృతురాలని అంబులెన్స్ లో తరలిస్తుండగా,మార్గం మధ్యలో మృతి చెందిందన్నారు .మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు .ఆమె మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. గత రెండు నెలల నుండి పలు పత్రికల్లో పేడ రంగు బ్యాండ్ చేయాలని వార్తలు ప్రచురించాయి. కానీ బేతంచర్ల మండలంలోని సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇంకా మండలం లోని మహిళలు క్షణికావేషంలో పేడ రంగు ( కెమికల్ విషయం ) తాగి మృతి చెందుతారేమో అని, మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కనుక సంబంధిత అధికారులు స్పందించి, పేడ రంగును నిషేధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్పెషల్ ఆఫీసర్ ను కలిసిన కార్యదర్శి

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 27** : బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి పద్మావతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి సమస్యల విషయంలో ఫిర్యాదులు అందినప్పుడు వాటి విషయంలో సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కార్యదర్శికి సూచించారు. గ్రామంలో పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని కార్యదర్శికి సూచించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది

మంగళవారం 28 - 07 -2026

# మహానంది రోడ్డులోని 30 ఎం.ఎల్.డి తాగునీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా





### పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్లాంట్ నిర్వహణ, శుద్ధీకరణ ప్రక్రియలను నిశితంగా పరిశీలించిన మంత్రి, కలెక్టర్

**నంద్యాల సిటీ బ్యూరో జులై 27 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ ప్రజల ఆరోగ్య భద్రత, నాణ్యమైన తాగునీటి సరఫరాపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని . ఇందులో భాగంగా సోమవారం నంద్యాల మహానంది రోడ్డులో గల అమృత్ పథకం కింద నిర్మించిన 30 ఎం.ఎల్.డి తాగునీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మంత్రి మరియు కలెక్టర్ గారు ప్లాంట్‌లోని ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. నీటి శుద్ధీకరణ (ఫిల్ట్రేషన్) ప్రక్రియ జరుగుతున్న తీరును, క్లోరినేషన్ విధానాన్ని మరియు ప్లాంట్ నిర్వహణ రిజిస్టర్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీరు పూర్తిగా స్వచ్ఛంగా, సురక్షితంగా ఉండేలా ప్రతిరోజూ ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. శుద్ధీకరణ కేంద్రం ప్రాంగణంతో పాటు నీటి నిల్వ ట్యాంకులను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, ఎక్కడా కాలుష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల నుండి వచ్చే నీటి సమస్యల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, గుర్రప్ప, ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోలీసు ట్రాకర్ (డాగ్ ) జాగీలశీ 'రాఖీ' మృతి.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పోలీసుశాఖలో 2017 నుండి 2026 వరకు సుమారు 9 సంవత్సరాల పాటు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో విశేష సేవలందించిన పోలీసు ట్రాకర్ డాగ్ 'రాఖీ' వృద్ధాప్యంతో పాటు అనారోగ్య కారణాల వల్ల ఆదివారం సాయంత్రం కర్నూలులోని స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సమీపంలోని డాగ్ స్క్వాడ్ కార్యాలయంలో మృతి చెందింది. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం దిన్నేదేవరపాడు సమీపంలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో రాఖీ మృతదేహానికి ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఇతర పోలీసు అధికారులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. లాబ్రడార్ జాతికి చెందిన మగ ట్రాకర్ డాగ్ అయిన రాఖీ, డాగ్ స్క్వాడ్‌లో పనిచేసిన కాలంలో దొంగతనాలు, హత్య కేసులతో పాటు పలు నేరాల దర్యాప్తులో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలందించింది. పోలీసు ట్రాకర్ డాగ్ రాఖీ కర్నూలు జిల్లాకు వచ్చినప్పటి నుంచి డాగ్ హ్యాండ్లర్‌గా హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఆర్ఐ (అడ్మిన్) జావేద్, ఆర్ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పులుల దినోత్సవం




**నంది పత్రిక ఆత్మకూరు..** ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు డివిజన్ తెరిసా కాలేజీ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పులుల పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, అడవుల ప్రాముఖ్యత మరియు వన్యప్రాణుల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ వైల్డ్ లైఫ్ హెడ్ మొహమ్మద్ ఇద్రిస్ మాట్లాడుతూ, పులులు అడవుల పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వన్యప్రాణులు కనిపించినప్పుడు వాటికి ఎలాంటి హాని చేయకుండా వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. హనుమాన్ వ్యాప్ ద్వారా వన్య ప్రాణులను కాపాడటం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె. జ్యోతి స్వరూప్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ , ఆత్మకూరు, టి. రాంబాబు, ఏ బి ఓ ప్రొటెక్షన్ వాచెర్స్ మరియు సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ సిబ్బంది ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు ఇంటింటికీ చేరవేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆదోని పట్టణంలోని మండగిరి పంచాయతీ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా పారదర్శక పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, వృద్ధులు మరియు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఇంటింటికీ వివరించి, కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి లభిస్తున్న విశేష ఆదరణను మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు ఎక్స్ ఎంపీపీ మురళి, వడ్డేమాన్ గోపాల్, బెస్తా ఓంకార్ ,సాదిక్ వలి, బాబురావు, దేవేంద్ర, రాఘవరెడ్డి, చిరంజీవి, అబ్దుల్, కుప్పగల్ హనుమంతు, భరత్, ఉపేంద్ర,వీరేష్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## జిల్లా అంతటా "స్మార్ట్ కిచెన్ల" విస్తరణ..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక:** జిల్లాలో కిచెన్ మేనేజర్లుగా ఎస్.హెచ్.జి. మహిళల ఆధ్వర్యంలో వినూత్నంగా అమలవుతున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ.. దేశానికే స్ఫూర్తిగా నిలుస్తున్నందుకు జిల్లా యంత్రాంగం గర్వించదగ్గ విషయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, మరింత విస్తృత పరిచేలా చేపట్టిన అదనపు స్మార్ట్ కిచెన్ ల నిర్మాణ పురోగతిపై.. సంబంధిత కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ కిచెన్ నిర్వహణ బాధ్యతలను కిచెన్ మేనేజర్లుగా మహిళా సంఘాల సభ్యులకు అప్పగించడంతో మహిళల సమర్థ నిర్వహణతో విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారం సకాలంలో అందుతోందన్నారు. స్మార్ట్ కిచెన్‌లో తయారవుతున్న భోజనంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వస్తున్న సానుకూల స్పందన ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అందుతున్న సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం దశలవారీగా స్మార్ట్ కిచెన్ల విస్తరణ వేగంగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఏర్పాటైన కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేస్తుండగా, రెండు, మూడో దశలోని కేంద్రాలు విస్తరణ దశలో ఉన్నాయని, నాలుగో దశలో విస్తరిస్తున్న భవనాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు. ప్రతి విద్యార్థికి కూడా భోజన ప్లేట్ యూనిక్ గా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింట్లో కూడా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని స్మార్ట్ కిచెన్ల నిర్వహణలో భాగంగా.. శుచిగా, రుచిగా వంట వండడం, సకాలంలో రవాణా, సంతృప్తి స్థాయిలో వడ్డించడం.. మొదలైన అంశాల్లో పనితీరుపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. త్వరలో జిల్లాలో ప్రతిరోజూ సుమారు లక్ష మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. దేశంలోనే ఏ సంస్థ అమలు చేయని స్థాయిలో అత్యాధునిక సాంకేతికత, పటిష్టమైన నిర్వహణ వ్యవస్థ, నాణ్యత ప్రమాణాలతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి అధికారి, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి స్మార్ట్ కిచెన్ వ్యవస్థను జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి జోయెల్ విజయకుమార్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి, ఎపి సీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ అనురాధ, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ గణాంక పితామహుడు పీసీ మహాల నోబీస్ కు నివాళులు... తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా: జులై: 27: (నంది పత్రిక)** భారతదేశంలో గణాంక శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన మహాల నోబిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ దేశ అభివృద్ధిలో గణాంకాల ప్రాముఖ్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలు ఆర్థిక విధానాలు జనాభా లెక్కలు వ్యవసాయం విద్యా ఆరోగ్య రంగాల్లో గణాంకల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. భారత ప్రణాళికా వ్యవస్థ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1931లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్( ఐ ఎస్ ఐ ) నుస్థాపించి గణాంక పరిశోధనలకు బలమైన పునాది వేశారు. అలాగే జాతీయ నమహ సర్వే (ఎన్ఎస్ఎస్) రూపకల్పంలోనూ ఆయన విశేష సేవలు అందించారు. గణాంక శాస్త్రాన్ని ప్రభుత్వ విధానాల్లో సమర్థవంతముగా వినియోగించేలా మార్గని నిర్దేశం చేశారు. విద్యార్థులు యువత మహాల నోబిస్ స్ఫూర్తితో పరిశోధన విజ్ఞాన కేంద్రాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, డిప్యూటీ తహసిల్దార్ లు సత్యదీప్, ఎన్. నాగన్న, సహాయ గణాంక అధికారి హనుమంతు, సర్వే అతిఫ్, వీఆర్ఏలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



## 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా - డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం"కి ఘన నివాళులు యువతకు ఆయన ఆశయాలే చిరస్థాయి స్ఫూర్తి"...

### అడిషనల్ డీఎంఈ & కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ మెడికల్ కాలేజీ యందు సోమవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా న్యూ లెక్చరర్ గ్యాలరీ యందు ఉన్న 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం విగ్రహానికి ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ లు, విభాగాధిపతులు ప్రొఫెసర్లు పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, "భారతరత్న", "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా యువతకు, వైద్య విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అత్యంత సాధారణ కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన ఆయన, కృషి, క్రమశిక్షణ, వినయం, దేశభక్తి, విజ్ఞానంతో ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. ఆయన శాస్త్రవేత్తగా భారత క్షిపణి, అంతరిక్ష సాంకేతిక రంగాల్లో విశేష సేవలందించడమే కాకుండా, రాష్ట్రపతిగా కోట్లాది మంది యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని అన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, ఆ కలలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలని తన జీవితమంతా సందేశం ఇచ్చిన మహనీయుడు డాక్టర్ కలాం అని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు విజ్ఞానంతో పాటు మానవతా విలువలను పెంపొందించుకుని సమాజానికి సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ అబ్దుల్ కలాం ప్రసిద్ధ సూక్తిని గుర్తు చేశారు:"డ్రీం , డ్రీం , డ్రీం . డ్రీమ్స్ ట్రాన్స్ఫార్మర్ ఇంటో థాట్స్ అండ్ థాట్స్ రిజల్ట్స్ ఇన్ యాక్షన్ ."దీనిని తెలుగులో వివరిస్తూ, "కలలు కనండి... ఆ కలలు ఆలోచనలుగా మారాలి. ఆ ఆలోచనలు కార్యాచరణగా మారి వ్యక్తి విజయానికి, దేశ ప్రగతికి మార్గదర్శకంగా నిలవాలి" అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రజా బంధు కీర్తిశేషులు ప్రకట కోటయ్య జన్మదిన ము ను పురస్కరించుకొని ప్రిన్సిపల్ కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి చేనేత రంగానికి వారు చేసిన కృషిని, మరొకవైపు స్వాతంత్ర సమరయోధుడిగా, సహకార రంగాన్ని బలోపేతం చేసిన గొప్ప వ్యక్తిగా కీర్తిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు డాక్టర్ సింధియా శుభప్రద, ఫిజియాలజీ మైక్రోబయాలజీ విభాగాధిపతులు డా. ఎలిజబెత్ రాణి, డా. నాగజ్యోతి, ప్రొఫెసర్లు డా.వాల్మీకి శ్రీనివాస్,డా. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. రవి నాయక్ డా. వెంకటేశ్వర్లు డా. ప్రసన్న రాణి, లెక్చరర్ సురేష్ కుమార్,సుధాకర్, వినోద్ కుమార్, హరి, ఎస్సార్లు పీజీలు యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విప్లవ జ్వాలను రగిలించడానికే సిపిఐ పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు




**కర్నూల్ సిటీ నందిపత్రిక** దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ మార్పులను విద్యార్థి,యువత, కార్మికులు,ఎదిరించడానికి వారిలో రాజకీయచైతన్యం నింపి విప్లవ జ్వాల రగిలించడానికే సిపిఐ పార్టీ రాజకియ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిందని సిపిఐ పార్టీ మండల,పట్టణ కార్యదర్శి లు రాజు శేషుకుమార్ అన్నారు. సోమవారం ఏఐటియుసి కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శేషుకుమార్ అధ్యక్షతన సిపిఐ పార్టీ పట్టణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి రాజు, బి కె ఎం యు జిల్లా అధ్యక్షులు కృష్ణ,బి కె ఎం యు మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆచారి, బి కె ఎం యు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు నూతన విద్యార్థి, యువత, కార్మికుల నాయకుల్లో రాజకీయా చైతన్యం నింపేదుకే జిల్లాలోని మంత్రాలయంలో మంగళవారం నుండి మూడు రోజులపాటు రాజకీయశిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతోందని వారు అన్నారు. జిల్లా స్థాయి రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతుల్లో శిక్షణ పొంది భవిష్యత్తు ఉద్యమాలకు విద్యార్థి, యువత, కార్మిక, కర్షక, మహిళా, పీడిత,అణగారిన వర్గాలను సన్నద్ధం చేయడానికి నూతన నాయకులను, ప్రజాసంఘాల బాద్యులకు ఈ శిక్షణా తరగతులు ఎంతో దోహద పడతాయని తప్పకుండా శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని వారు చెప్పారు. ఈ సమావేశంలో హమాలీ సంఘం నాయకులు గంగన్న, నాగరాజు, మద్దిలేటి, రంగస్వామి, అయ్యన్న, నాగరాజు చేనేత కార్మికసంఘం నాయకులు కృష్ణ , ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల అదనపు ఎస్పీ చేతుల మీదుగా కర్నూలు రైల్వే స్టే హౌస్ ఘన ప్రారంభం.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రైల్వే స్టే హౌస్ (రూమ్స్ & డార్మిటరీ) ను నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాషా ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి స్టే హౌస్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన గదులు, డార్మిటరీ, ఇతర వసతి సౌకర్యాలను పరిశీలించారు. ప్రయాణికులకు అందుబాటు ధరల్లో పరిశుభ్రమైన, నాణ్యమైన వసతి కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. కర్నూలు రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు ఈ స్టే హౌస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టే హౌస్‌లో ఏసీ సింగిల్ రూములు, డబుల్ రూములు, 24 గంటల సేవలు, భద్రత, పరిశుభ్రమైన వాతావరణం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు నౌషాద్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైల్వే అధికారులు, జీఆర్పీ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆత్మకూరు సబ్ యూనిట్ పరిధిలోని డెంగ్యూ మాస ఉత్సవాలు

**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు పట్టణంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు ముగింపు వారం సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీ నాగేంద్రుడు గారిచే మరియు సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి గారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, నిల్వ నీటిలో దోమ లార్వాను పెరగకుండా చూసుకోవడం ద్వారా, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. ఆత్మకూరు సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ కృష్ణా రెడ్డి గారు మాట్లాడుతూ దోమల కీటక నాశని ద్రావణం మనకు అందుబాటులో ఉందని ప్రతి గ్రామ పంచాయతీకి ఈ ద్రావణాన్ని అప్పజెప్పి పిచికారి చేయించడం ద్వారా డెంగ్యూ తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ నాగేంద్రుడు గారు, ఆత్మకూరు సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ కృష్ణారెడ్డి గారు, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు గారు హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి గారు, పంచాయితీ సెక్రటరీ ప్రభాకర్ గారు, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, నాగులు, రాములు నాయక్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత...!

### జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా



**కడప, బ్యూరో చీఫ్ జూలై 27: నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత, ప్రజల సంతృప్తికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని, పొంతనలేని నివేదికలు సమర్పించకుండా వాస్తవ సమాచారంతోనే నివేదికలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు.పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రజలు సులభంగా తమ అభిప్రాయాన్ని నమోదు చేసేలా కనిపించే ప్రదేశాల్లో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే ప్రజలు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చని తెలిపారు. ప్రజలు అందించే ప్రతి స్పందన అధికారిక పీజీఆర్ఎస్ వ్యవస్థకు చేరి సేవల మెరుగుదలకు ఉపయోగపడుతుందని, ప్రజల సూచనలు ప్రభుత్వానికి విలువైనవన్నారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, ఎస్డీసి వెంకటపతి, డిప్యూటీ కలెక్టర్లు జాన్ ఇర్విన్, రంగస్వామి, శివ రామిరెడ్డి, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఎస్ఎస్ఏ ఏసీపీ అనురాధ, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికే స్ఫూర్తిగా “స్టార్ట్ అప్ కడప“..!!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష



**కడప బ్యూరో చీఫ్, జూలై 27 నంది పత్రిక** : యువతలో ఆవిష్కరణలు, పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించి, ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్మిస్తున్న “స్టార్ట్ అప్ కడప“ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో.. పి–4 విధానం ద్వారా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న “స్టార్ట్ అప్ కడప“ నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన తో కలిసి సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. “ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ట్ అప్“ అనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా జిల్లా యంత్రాంగం వినూత్నంగా ఈ కేంద్రాన్ని రూపొందిస్తోందన్నారు. యువతలో సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందిస్తూ, కొత్త వ్యాపారాలకు మార్గనిర్దేశం చేసే కేంద్రంగా ఇది రూపుదిద్దుకుంటోందని చెప్పారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, కో–వర్కింగ్ స్పేస్‌లు, శిక్షణా కేంద్రాలు, సమావేశ మందిరాలు, వ్యాపార సలహా సేవలు వంటి అన్ని మౌలిక వసతులతో నిర్మితమవుతున్న ఈ కేంద్రం ద్వారా స్టార్ట్ అప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలకు ఒకే వేదికపై అవసరమైన సహకారం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీంతో కడప జిల్లా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా ఎదిగే అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు.

నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రస్తుతం ఫినిషింగ్ పనులు, గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కడప నగర పాలక సంస్థ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, కాంట్రాక్టర్లు, ప్రాజెక్ట్ డిజైనర్లు, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల హాస్టల్ కు మినీ ఆర్వో ప్లాంట్...



**చాగలమర్రి జూలై 27 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని బీసీ బాలికల హాస్టల్ కు నంద్యాల జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు మినీ ఆరో ప్లాంట్ మంజూరు చేశారు. సోమవారం మినీ ఆర్వో మిషన్ ను బీసీ హాస్టల్లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినుల త్రాగునీటి సౌకర్యార్థమై ఆర్వో ఏర్పాటు చేయడం జరిగిందని బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తెలిపారు. ట్యాంకుల ద్వారా సరఫరా అయ్యే నీటి ద్వారా ఫిల్టర్ చేసి మంచి నీటిగా తయారయ్యి త్రాగేందుకు వీలుగా ఉంటుందన్నారు. అలాగే సోలార్ ప్లాంట్ మరమ్మత్తులు చేపట్టి విద్యార్థినులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసిన వారికి సమాచారం అందజేశామని హెచ్ డబ్ల్యూ ఓ తెలిపారు.

## సమస్య పరిష్కరించటంలో జాప్యం చేయకూడదు...

### తహసిల్దార్ ఫణింద్రుడు



**చాగలమర్రి జూలై 27 నంది పత్రిక** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు జాప్యం చేయకూడదని, కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని తహసిల్దార్ ఫణీంద్రుడు సోమవారం ప్రజా పరిష్కార వేదికలో రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. మండలంలో భూ సమస్యలు అధికం కావడానికి గ్రామ రెవెన్యూ అధికారులే నని మరల సమస్యలు పునరావతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రెవిన్యూ సిబ్బందికి ఉందన్నారు. ఎప్పటికప్పుడు ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ కు పరిష్కార నివేదికలను పంపాల్సి ఉందన్నారు. సాగులో ఒకరు, రికార్డులలో మరొకరు ఉండటం ద్వారా రైతులకు తగాదాలకు దారితీస్తోందని పోలీస్ స్టేషన్ వరకు రైతులు వెళ్లకుండా తక్షణ చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రంలో ఎస్టి కులస్తులను ఓసీలుగా నమోదు చేశారని సమస్యను పరిష్కరించాలని తహసిల్దార్ కు గిరిజనులు విన్నవించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల అధికారులు, వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు.

## మాదక ద్రవ్యాల రహిత భారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి..!

### జూలై 31న వివిధ విభాగాల్లో యువతకు పోటీలు

### జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా




**కడప, బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక**మాదక ద్రవ్యాల రహిత, అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణానికి యువత తమ ప్రతిభను సమాజ హితానికి వినియోగించాలని జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో “నషా ముక్త్ యువ వికసిత్ భారత్“ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... యువత చైతన్యంతోనే మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ కడప నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా యువతలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.అందులో భాగంగా ప్రతిజ్ఞ, ప్రశ్నోత్తరాలు, సంగీతం, నృత్యం, చిన్న చిత్రాలు, వీధి నాటకాలు, కవిత్వం, వక్తృత్వం, నినాద రచన, చిత్రలేఖనం వంటి పలు విభాగాల్లో యువతకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శిస్తూ మాదక ద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చేరవేయాలని సూచించారు.ఈ పోటీలు జూలై 31, 2026న కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించబడనున్నాయని, ఆసక్తి గల యువత పోస్టర్‌లోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నమోదు చేసుకుని పాల్గొనాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాన్ ఇర్విన్, జిల్లా యువజన అధికారి దీపక్ జేమ్స్, స్టెప్ కార్యాలయ సిబ్బంది, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలోశ్రీ స్వామిఅమ్మవార్లకు ఆహ్వాన పత్రికలు సమర్పణ



**శ్రీశైలం జూలై 27(నంది పత్రిక)** వర్షాభావ పరిస్థితులు తొలగి సకాలంలో తగినంత వర్షాలు కురవాలని, పాడిపంటల సమృద్ధితో దేశం మరియు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఆగష్టు 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వరుణయాగం మరియు శ్రీస్వామివారికి సహస్రఘటాభిషేకం, అమ్మవారికి విశేషార్చనలు, కార్యక్రమ సంబంధి హోమాలు, జపాలు, పారాయణలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా 10వ తేదీన శ్రీస్వామివారికి ప్రధాన కలశాలతోనూ మరియు సహస్రఘటాలతో విశేషంగా అభిషేకం జరిపించబడుతుంది. 11వ తేదీన పూర్ణాహుతి, కలశోద్వాసనతో ఈ కార్యక్రమం ముగియనున్నది. ఈ సందర్భంగా ( 27.07.2026) స్థానిక గౌరవశాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు వరుణయాగ సహిత సహస్రఘటాభిషేక ఆహ్వానపత్రికలను శ్రీస్వామిఅమ్మవార్లకు సమర్పించారు. ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ఆలయ మహాద్వారం వద్ద ఈ ఆహ్వానపత్రికలకు శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా రత్నగర్భగణపతిస్వామివారికి, స్వామిఅమ్మవార్లకు,కుమారస్వామివారికి, నందీశ్వరస్వామివారికి ఈ ఆహ్వానపత్రికలు, ఫలపుష్పాలు, అమ్మవారికి వీటితో పాటు పసుపు, కుంకుమలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఎ.వి. రమణ, శ్రీమతి బోనేని రమణమ్మ, శ్రీ చిట్టిబొట్ల భరద్వాజశర్మ, శ్రీమతి జి. లక్ష్మేశ్వరి, శ్రీమతి గుల్ల గంగమ్మ, శ్రీమతి కోడె కాంతివర్ధిని, శ్రీ శంకరశెట్టి పిచ్చయ్య, శ్రీమతి జవ్వాజి రేఖాగౌడ్, శ్రీ ఆలా అనిల్‌కుమార్, శ్రీ మేడా మురళీధర్, శ్రీమతి ఉప్పుటూరి సుబ్బలక్ష్మి, శ్రీమతి పి.యూ. శివమ్మ, శ్రీమతి జిల్లెల శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితులు కారపర్తి నాగేశ్వరరావు, శ్రీ వేమిరెడ్డి కోటారెడ్డి, శ్రీ వాయిగండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థాన అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు, తదితరులు కూడా పాల్గొన్నారు.





# బైకు ఆటో ఢీ

### -యువకుడికి మూడుచోట్ల కాలు విరిగిన వైనం

### -గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థికి గాయాలు





**కొత్తపల్లి నంది పత్రిక :** బైకు,ఆటో ఢీకొనడంతో ఓ యువకుడికి. ఓ విద్యార్థికి తీవ్రగాయాలు అయిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే వీరాపురం గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ ఆటోలో ఎర్రమఠం వైపునుంచి కొత్తపల్లి వైపు వస్తున్నాడు. అదే సమయంలో శివపురం గూడెంకు చెందిన సురేష్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి అయిన శివశంకర్ను బైకూపై తీసుకొని పెద్దగుమ్మడాపురం నుంచి ముసలిమడుగు వైపు వెలుతున్నారు. ఈ క్రమంలో ముసలిమడుగు గ్రామ సమీపంలోని నీలగిరి చెట్ల ప్రాంతలో బైకు ఆటో ఢీ కొన్నాయి. ఈ ఘటనలో సురేష్కు కుడికాలు మోకాలు క్రింది భాగంలో మూడుచోట్ల విరిగాయి, తలకు, మొఖానికి కూడా రక్తగాయాలు అయ్యాయి. అదేవిధంగా శివశంకర్ అనే విద్యార్థికి కూడా తలకు, కుడికాలుకు అక్కడక్కగా రక్తగాయాలు అయ్యాయి. అక్కడే పాలాల్లో పనిచేస్తున్న రైతులు హుటాహుటిన అక్కడి చేరుకొని 108కి సమాచారం ఇచ్చారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అందించి ‘ కర్నూలుకు మెరుగైన వైద్యం కోసం వెల్లాలని సూచించారు.



## శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు.

**బేతంచెర్ల జులై 27( నంది పత్రిక ).**నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసి ఉన్న శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంభక్తులకు ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఒక ప్రకటన తెలియ జేశారు.రేపు అనగా మంగళవారం ఉదయం 8:00 గంటలకు శ్రీ మదిలేటి నరసింహస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడును.ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ, నంద్యాల జిల్లా కార్యాలయం నుండి డిప్యూట్ చేయబడిన ఇన్‌స్పెక్టర్ శ్రీ రమేష్ ఆధ్వర్యంలో జరుగును కనుక, ఈ పవిత్ర హుండీ లెక్కింపు కార్యక్రమానికి భక్తులు, సేవకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయ వలసిందిగా మనవి చేశారు.



# చేనేత వస్త్ర అమ్మకాలకు ప్రోత్సాహకాలు





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక** సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించేందుకుగాను జిల్లా జాయింట్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ తో కలిసి చేనేత కాటన్ చీరలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత చీరలను మగ్గాలపై నేసి తయారుచేసిన వస్త్రాలను వివిధ ప్రదేశాలలో అమ్మకాలకు ప్రదర్శించడం వలన వినియోగదారులకు అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. భారతదేశంలో వస్త్ర కళలలో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు వున్నదని, అటువంటి రంగాన్ని మనమందరం ఆదుకొని మరింత గుర్తింపు తీసుకురావాలని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా విదేశీ వస్త్రాలతో పాటు నేత చీరలు, పట్టు వస్త్రాలు వంటి చేనేత వృత్తి వారు తమ స్వహస్తాలతో వేసిన సహజసిద్ధమైన డిజైన్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని అన్నారు. కాటన్ వస్త్రాలను ధరించడం వలన శరీరానికి ఎంతో హాయిగా ఉంటుందని అన్నారు. చేనేత రంగంలో ప్రపంచంలో ఏ దేశానికి లేని ప్రాముఖ్యత మన భారతదేశానికి ఉందని అన్నారు. చేనేత రంగాన్ని ఆదుకోవడానికి, నేత కార్మికుల ఆర్థిక పురోగతికి భారతీయులమైన మనమందరం తప్పక ప్రోత్సహించాలని అన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, సబ్సిడీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్థానిక చేనేత వస్త్రాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. సహకార సంఘాల ద్వారా తయారుచేసిన చేనేత వస్త్రాలను ఈ వస్త్ర ప్రదర్శనలో ఆచంట మండలం వేమవరం, పెంటపాడు మండలం రామచంద్రాపురం, ఇరగవరం మండలం కే ఐ పర్రు, పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామాలకు చెందిన వారు వస్త్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ వస్త్ర ప్రదర్శనలో పలువురు జిల్లా అధికారులు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి తమ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఏ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. నారాయణ, డ్వామా పిడి డాక్టర్ కె సిహెచ్ అప్పారావు, ఉన్నారు.



# ప్రజావినతుల స్వీకరణ.

## సత్వర పరిష్కారానికి అవగాహన.



**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల కేంద్రము లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రైతులు మరియు ఇతర రెవెన్యూ సమస్యల సంబంధించిన అర్జీలు స్థానికంగా ఇచ్చుకునే విధంగా విఆర్వోలు విఆర్ఏలు విలేజ్ సర్వేయర్లు ఇతర రెవెన్యూ సిబ్బంది ప్రోత్సహించాలని తహసిల్దార్ శ్రీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలు సర్వేయర్లు ఇతర రెవెన్యూ సిబ్బందితో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గురించి తాసిల్దార్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆర్ ఓ ఆర్, వెబ్ ల్యాండ్, రీ సర్వే , రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా పరిష్కార మార్గానికి అవగాహన కల్పిస్తూ తహసిల్దార్ ఐ విజయ శ్రీ దిశ నిర్దేశం చేశారు. ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి వెరిఫికేషన్ పూర్తి చేసి పరిష్కరించడమే ధ్యేయంగా కృషి చేయాలని తాహసిల్దార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కే కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర కుమార్, మండల సర్వేయర్ చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

# జూలై 27 నుండి ఈనెల 31 వరకు రక్తదాన ప్రచార వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### రక్తదాన వారోత్సవాల ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో జూలై 27 నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో సోమవారం రక్తదాన వారోత్సవాలలో భాగంగా ప్రచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. 'స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు' శాఖ ఆధ్వర్యంలో జూలై 28 నుండి జూలై 31 వరకు ఈ రక్తదాన ప్రచార వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ కే.ఆర్. కల్పశ్రీ, డి.ఆర్.ఓ ప్రభాకర్ రావు, ఎస్.జి.ఎస్.డబ్ల్యూ అధికారి వెంకటలక్ష్మి, డ్వామా పి.డి డాక్టర్ కే.సి.హెచ్. అప్పారావు, పి.జి.ఆర్.ఎస్ పర్యవేక్షణాధికారి సి. దోసిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భద్రిరాజు లతో కలిసి సంయుక్తంగా గొడవ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ.. జిల్లాలో రక్తం కొరత కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో, రక్తదానంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి నెల మొదటి మరియు మూడవ శుక్రవారాల్లో ఒక్కో ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. రెడ్ క్రాస్ మరియు స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 31 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా జూలై 28న తాడేపల్లిగూడెం, 29న నరసాపురం, 31న భీమవరం డివిజన్లలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. అదే స్ఫూర్తితో అన్ని ప్రభుత్వ శాఖలు, వాటి అనుబంధ సంస్థల ఉద్యోగులు రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని గ్రామీణ, వార్డు సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది అందరూ ఈ శిబిరాల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను అధికారుల దృష్టికి చేర్చే ఏకైక మార్గం.



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లో అందిన ఫిర్యాదులు క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా అధికారులు నిరంతరం సమీక్షించుకుంటూ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి.

### పీజీఆర్ఎస్‌లో 169, రెవెన్యూ క్లినిక్‌లో 43 దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక** జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను అధికారులు స్వీకరించి ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ, ఇంచార్జి రెవెన్యూ అధికారి పి. ప్రభాకర్, పీజీ ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, తదితర అధికారులు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లలో అందుతున్న ప్రతి ఫిర్యాదును నిబంధనల మేరకు నిర్దేశిత గడువు లోపల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. కేవలం అర్జీలను క్లోజ్ చేయడం ముఖ్యం కాదని, క్షేత్రస్థాయిలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. అధికారులు రీ-ఓపెన్ (మళ్లీ వచ్చే) అర్జీల సంఖ్య తగ్గాలని అన్నారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రత, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 169 దరఖాస్తులు, అలాగే రెవెన్యూ క్లినిక్‌లో 43 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోడూరు మండలం పూజారి వారి గరువు నుండి ఇళ్ల లక్ష్మి నాకు ఇద్దరు పిల్లలు పాప పదో తరగతి, బాబు ఎనిమిదోవ తరగతి చదువుచున్నారు. మా ఫ్యామిలీ మ్యాపింగ్ లో మా తమ్ముడు పేరు చెల్లిబోయిన రవి ఉండుటవలన మా పిల్లలకు తల్లికి వందనం డబ్బులు పడటం లేదు ఫ్యామిలీ మ్యాపింగ్ నుండి ఆమె తమ్ముడు పేరు తొలగించాలని కోరారు. ఆచంట మండలం, వల్లూరు గ్రామం ఉత్తరపాలెంలో ఆర్ అండ్ బి రోడ్డు అవతల ఉన్న నివాస గృహముల వారు వాడకం నీరును మరియు బాత్రూం నీరును రాత్రి సమయంలో పంట బోధి లోనికి వదిలివేయుచున్నారు. పంట పొలములు పాడైపోయి ఇండ్ల వద్ద దోమల బెడద ఎక్కువగా ఉంది పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన కడిమి జయలక్ష్మి, జోగి సత్యనారాయణ, యల్లమిల్లి నాని, రామకృష్ణ మూర్తి, తదితరులు కోరారు. గణపవరం మండలం, కుముదవల్లి గ్రామం మాజీ సర్పంచ్ పి.శ్రీనివాస్, మరియు గ్రామ ప్రజలు మండలంలోని కుమ్ముదువల్లి గ్రామపంచాయతీ పరిధిలో వదలపాలెం ఆర్ అండ్ బి రోడ్డుకు ఉన్న మురుగు డ్రైన్ పై



లేఅవుట్ కొరకు కుక్కల ముసలయ్య బ్రిడ్జి నిర్మించుటకు ప్రయత్నం చేయుచున్నారు. వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. యలమంచిలి మండలం, ఇలపకుర్రు గ్రామం నుండి కంబాల కస్తూరి, తన భర్త అకాల మరణం చెందుట వలన తన భర్త పేరును ఉన్న ఆస్తిని తన పేరును మార్చుకొనుటకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్నగూడెం నుండి ఉక్కునూరి దుర్గ సంబంధించి సర్వే నెంబరు 167-4లో 49 సెంట్లు సర్వే నెంబరు 168-3లో 101 సెంట్లు భూమికి సంబంధించి ఇటీవల నిర్వహించిన రీ సర్వేలో మొత్తం పది సెంట్లు భూమి తగ్గినది సరిహద్దు భూమిలో చూపిస్తున్నది వెంటనే సర్వే చేయించి తన భూమి కి హద్దులు చూపి న్యాయం చేయాలని కోరారు. భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం దేగాపురం నుండి పిల్లి ఫిలిప్, తన సరిహద్దు పొలం వారు ఎటువంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా చేపల చెరువు తవ్వకం చేస్తున్నారు. వాటి వల్ల తన పొలంకు పంట నష్టం జరుగుతుంది అని వెంటనే ఆపే చర్యలు తీసుకోవాలని కోరారు. వయోవృద్ధులు, వికలాంగులు, నడవలేనివారు తమ పరిధిలోని మండలాల్లో అధికారులకు తమ సమస్యల అర్జీలను దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పరిష్కరించ దగ్గ ప్రతి అర్జీని కచ్చితంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. అనంతరం పి జి ఆర్ ఎస్ అర్జీలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. సమస్యల పరిష్కార ప్రగతి ఎల్లవేళలా మెరుగ్గా ఉండాలని అన్నారు. అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేసే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తదుపరి సమావేశం నాటికి సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయో వృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబర్ యం. దుర్గ ప్రసాద్, అర్జీ దారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ సంక్షేమం అందించే బాధ్యత కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### ఘనంగా ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం

### రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక** అరాచక పాలన నుండి అభివృద్ధి సంక్షేమాల పరుగులు పెట్టించే కూటమి పాలన పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం చిన్నయ్యంపాలెం గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. గత ప్రభుత్వం చేయకుండా రాష్ట్రాన్ని నిలువునా ముంచిన పలు విషయాలపై ప్రజలకు వివరించారు. అలాగే మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. గృహిణులకు సంవత్సరానికి అందించే గ్యాస్ సిలిండర్ లు రాయితీలుపై చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మవడి పథకం ద్వారా ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు దీనిని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అంద జేస్తున్నామన్నారు. అలాగే రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై చైతన్యం చేశారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఆయా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు అర్హులైన వారి జాబితా సిద్ధంచేసి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అమలు చేసే బాధ్యత తను తీసుకున్నట్లు స్పష్టం చేశారు. పలు సమస్యలపై ఆమెకు వినతులు రాగా స్పందించిన ఆమె ఆయా శాఖల అధికార యంత్రాంగానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు,మాజీ సర్పంచ్ కోపూరి రత్నం , మండల తెలుగు యువత అధ్యక్షులు బొరంగి అనుదీప్, అరకు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు చెక్కా పండు బాబు , బూత్ ఇంచార్జ్ చవల కుమార్ బాబు, ఎలిసెట్టి అప్పన్న, తోట వీరబాబు,జడ్డంగి తెలుగు మహిళ అధ్యక్షురాలు సాగిన చిన్నమ్ములు, రేలంగి శ్రీను, గూడెం సీత, పూజారి సత్యవతి, పందిరి చిన్న బ్బాయి, చలుమర్తి బన్ను, ముర్ల వీరబాబు, రెడ్డి వెంకటరమణ, ఎలిసెట్టి భద్రం,మంత్రిప్రగడ రాజారావు, కుంజం ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలలో అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించి పరిష్కార విధానం, అర్జీదారులు సంతృప్తి, అధికారుల ప్రవర్తనలను పరిశీలించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునందు అర్జీదారులకు నేరుగా ఫోన్ చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆకివీడు మండలం, కుప్పనపూడి గ్రామానికి చెందిన మదుం నాగ ధన లక్ష్మి తాను వితంతు మహిళనని వితంతు పెన్షన్ మంజూరు చేయవలసినదిగా దరఖాస్తు చేశానని అధికారులు చక్కగా స్పందించి వితంతు పెన్షన్ మంజూరు చేయనున్నారని తెలియజేశారు. ఆకివీడు మండలం, పెదకాపవరం గ్రామానికి చెందిన చెందిన మద్యానపు అన్నపూర్ణ అనువారు తాము 50 సంవత్సరముల పై నుండి నివసిస్తున్న స్థలము యొక్క దారి మార్గమును కొందరు ఆక్రమించి మాకు దారిమర్గము లేకుండా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేయగా అధికారులు వెంటనే స్పందించి దారి మార్గములో ఉన్నటువంటి ఆక్రమణలను తొలగించియున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. లిలిఅత్తిలి మండలం, మంచిలి గ్రామానికి చెందిన సత్తి శ్రీనివాసరెడ్డి తనకు రావలసిన ఇంక్రిమెంట్లు నిలుపుదలచేసియున్నారని వెంటనే మంజూరు చేయవలసినదిగా కోరగా అధికారులు ఇంక్రిమెంట్ మంజూరు చేసియున్నారని తెలియజేశారని, అధికారుల చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. లిలిఅత్తిలి మండలం, ఉనికిలి గ్రామానికి చెందిన గొడవర్తి తిరుపతి రావు తమ వ్యవసాయానికి నీరులేక పొట్ట దశలో ఇబ్బందులు పడుతున్నామని నీరు అందించవలసినదిగా కోరగా అధికారులు స్పందించి వంతులు వారిగా నీరు అందించియున్నారని తెలిపియున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అధికారులే స్వయంగా అర్జీదారుల వద్దకు వెళ్లి వారి సమస్యను సవివరంగా తెలుసుకుని నిబంధనల మేరకు ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారం విధానాన్ని అర్జీదారులతో నేరుగా ఫోన్ ద్వారా తెలుసుకుంటానని, పరిష్కార ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అధికారులను తెలియజేశారు







నంది పత్రిక

మంగళవారం 28 - 07 -2026

# చింతలపూడిలో 'రెండేళ్ల నమ్మకం' ప్రచారం ఊపందుకుంది

**డోర్ టు డోర్‌తో ప్రజల్లోకి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం - ఎమ్మెల్యే రోషన్ కుమార్**

**సాయిబాబా ఆలయంలో పూజలతో ప్రారంభమైన ప్రచారం**

**అందుబాటులో ఉండే నాయకత్వమే మాకు నచ్చింది" ప్రజలు**



**విజయవాడ బ్యూరో చీప్ జూలై 27: నంది పత్రిక** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సోమవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయం నుంచే డోర్ టు డోర్ ప్రచారాన్ని మొదలుపెట్టారు. దుకాణదారులను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు అడిగితెలుసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# యశోదలో పెద్దికి మంత్రి సీతక్క పరామర్శ

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్తితిపై మంత్రి సీతక్క ఆరా తీసారు. కుటుంబ సభ్యులను కలిసి దైర్యం తెలిపారు. పెద్దిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మంత్రి సీతక్క యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేటీఆర్ డాక్టర్లతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంసభ్యులను పరామర్శించిన కేటీఆర్, మంత్రి సీతక్క వారిలో మనోధైర్యాన్ని నింపారు. కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు.

# సిరిసిల్ల విద్యార్థికి కెటిఆర్ అండ

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తన ఔదార్యం చాటుచేసుకున్నారు. ఐఐటీ వారణాసిలో సీటు సాధించిన సిరిసిల్లకు చెందిన గడదాస్ అభినవ్‌కు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. కాలేజీ ఫీజును కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. సిరిసిల్లకు చెందిన గడదాస్ అభినవ్ తన తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, శ్రీలతతో కలిసి హైదరాబాద్‌లో కేటీఆర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐఐటీ వారణాసిలో సీటు సాధించిన అభినవ్‌ను కేటీఆర్ శాలువాతో సత్కరించారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కింద ల్యాప్‌టాప్ అందజేశారు. అంతేకాకుండా అభినవ్ కాలేజీ ఫీజును కూడా తానే చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. కేవలం చదువు మీద దృష్టి పెట్టి.. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినవ్‌కు కేటీఆర్ సూచించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు అభినవ్, అతని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి అందించిన ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మరువబోమని, కేటీఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు ఇప్పించండి

వీబీజీ రాంజీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలిప్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు నాగిరెడ్డిపేట ఎంపీడీవో గంగాధర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్‌అసిస్టెంట్లు మాట్లాడుతూ మండలం లోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ పథకంలో ఉన్న పనులతో పాటు ఇందిరమ్మ ఇల్లు, ఫొటో క్యాప్చర్, ఉపాధి కూలీల అటెండెన్స్, వనమహోత్సవం లాంటి అదనపు పనులు నిర్వర్తిన్నామని చెప్పారు. కానీ తమపై అదనపు పనుల భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకా తమకు సమయానికి జీతం ఇవ్వడం లేదని, ఇప్పటికైన తమకు ప్రతీ నెలా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సోమవారం నిర్వహించిన తమ శాఖ సమీక్ష సమావేశం బహిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తమకు మూడు నెలల జీతం రాలేదని, దీంతో తమ కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మేరా యువ భారత్ ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..




**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 27 నంది పత్రిక** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువజన సేవలు, దేశ నిర్మాణ వేదిక 'మేరా యువ భారత్' విస్తృత ప్రచార గోడ పత్రికను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం కలెక్టరేట్‌లో పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. యువతలో దేశభక్తి, స్వచ్ఛంద సేవ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక రిజిస్ట్రేషన్ మరియు అవగాహన డ్రైవ్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ.. దేశ ప్రగతిలో యువశక్తే కీలకమని, యువత అంతా ఈ వేదికలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా జూలై 01, 2026 నుండి ఆగస్టు 15, 2026 వరకు ఈ ప్రత్యేక రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.రిజిస్ట్రేషన్ ద్వారా యువతకు కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. సమాజ సేవలో భాగస్వామ్యం కావడం వల్ల క్షేత్రస్థాయి అనుభవం, సరికొత్త నైపుణ్యాల అభ్యాసం కలుగుతుంది అన్నారు. ఇందులో వ్యాస రచన, పోస్టర్ మేకింగ్, క్విజ్, డిబేట్ వంటి పోటీలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. లీడర్‌షిప్ ప్రోగ్రామ్స్, యూత్ క్యాంపులలో ఉచిత ప్రవేశం ఉందని, శిక్షణా తరగతులు, ప్రత్యేక వర్క్‌షాప్‌ల నిర్వహణ జరుగుతుందన్నారు . ఈ ధృవపత్రాలకు ప్రతి కార్యక్రమానికి ఈ-సర్టిఫికెట్లు మరియు జాతీయస్థాయి గుర్తింపు ఉందన్నారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ఎన్సిసి ఎన్వైవిఎస్ (నెహ్రూ యువ కేంద్ర సంఘటన్) వాలంటీర్లు, యువజన సంఘాల సభ్యులు మరియు సాధారణ యువతీ యువకులు అందరూ ఈ వేదికలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వెంటనే విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ ప్రభాకర్, డిస్టిక్ యూత్ ఆఫీసర్ రాహుల్ రెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, ఎస్ జి ఎస్ డబ్ల్యు అధికారి వెంకటలక్ష్మి, పి జి ఆర్ ఎస్ పర్యవేక్షకులు దోసి రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లు ద్వారా స్వీకరించిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి.

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై 27: నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు నుండి స్వీకరించిన ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోపుగా పూర్తిస్థాయి పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీదారులకు సంతృప్తిస్థాయి మరింత పెంచేలా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా చక్కని పరిష్కారం అందించాలని ఆదేశించారు భీమడోలు మండలం గుండుగోలనుకు చెందిన ఉయ్యూరు నాగరాజు నాకు అన్నదాత సుఖీభవ సాయం జమ కాలేదని, జమఅయ్యేలా చూడాలని కోరారు, ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన పేరూరి చంద్రశేఖర్ నా స్థలం ఆక్రమణకు గురైందని, రహదారి లేకుండాచేశారని విచారణ చేసి పరిష్కారం చూపాలని కోరారు,దెందులూరు మండలం గోపన్నపాలెం చెందిన వి.ధర్మారావు గ్రామపంచాయతీకి డంపింగు పనులు చేసానని, చాలా కాలం అయ్యిందని బిల్లులు చెల్లించాలని కోరారు, టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన వట్టి రాధాకృష్ణ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి టిటిడి నుండి నిధులు మంజూరు చేయించాలని కోరారు, పెదవేగి మండలం పెదకడిమి గ్రామానికి చెందిన చల్లగొల్ల వెంకటరావు మా గ్రామంలో పశువులు చెరువుకు నీటికొరత లేకుండా చూడాలని, పాడి, పశు వులు ఉన్న చాలామంది రైతులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి చేరిన సంక్షేమం ...







## ప్రతి ప్రాంతంలో కనిపిస్తున్న అభివృద్ధి అభివృద్ధి మా నిబద్ధత.సంక్షేమం మా బాధ్యత మంత్రి సవిత..

**అనంతపురం బ్యూరో చీప్ జులై 27 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం"కార్యక్రమంలో భాగంగా పెనుకొండ పట్టణంలోని ఘాడంగ్ స్ట్రీట్ వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత & జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రెండు సంవత్సరాల నమ్మకం రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం అనే నినాదానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తోందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక భద్రత వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల వద్దకే వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు.ప్రజలు కూటమి ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలు చేరేలా కృషి కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# ఇరిగేషన్ కెనాల్స్ ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా నిరంతర పర్యవేక్షణ చేయాలి

**సాగునీరు అందక ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీప్: జూలై 27 నంది పత్రిక** జిల్లాలో ఇరిగేషన్ కెనాల్స్ ద్వారా శివారు ప్రాంతాల పంట పొలాలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో సాగునీటి సరఫరా పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పోడూరు మండలం వద్దిపర్రు, గుమ్ములూరు, పెనుమదం, కవిటం గ్రామాల్లో సుమారు 760 ఎకరాలకు, అలాగే యలమంచిలి మండలంలోని యలమంచిలి, మేడపాడు గ్రామాల్లో 150 ఎకరాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి ఆయా గ్రామాల పంట పొలాలకు వెంటనే సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ కాలువల ద్వారా నీటి సరఫరాను పర్యవేక్షించాలని, ఎక్కడైనా అవరోధాలు ఉంటే వెంటనే తొలగించి రైతులకు నిరంతర సాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సాగునీరు అందక ఏ ఒక్క రైతు కూడా ఇబ్బందులు ఎదుర్కోకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి వారం సాగునీటి సరఫరా పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్..వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ యం.రమేష్, ఇరిగేషన్ డీఈలు, నీటి సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# కొల్వాయి ఎత్తిపోతలను ప్రారంభించండి

**రైతులతో కలసి పరిశీలించిన జీవన్ రెడ్డి**

జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలం కొల్వాయి మండలం ఎత్తిపోతల పథకాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాలిపోయిన మోటార్లను పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం తో నీళ్లు అందక సాగు చేయడం లేదని రైతులు వాపోయారు. విద్యుత్ డీఈ, ఎస్ఈలతో జీవన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. కొల్వాయి ఆరేపల్లి లో మోటార్లు మరమ్మతు చేయించాలన్నారు.ఏడాదికాలంగా మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. అధికారులు అంచనాలు రూపొందించేది ఎప్పుడు? నీళ్లు అందించేది ఎప్పుడని ప్రశ్నించారు. రైతుల అదృష్టం కొద్ది కాలువలో నీళ్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు మోటర్లు మరమ్మతు చేపట్టి పంపులు వినియోగించాలని కోరారు ఈనెల 31లోగా మోటార్ల మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల రీప్లేస్మెంట్ చేయగలిగితే ఖరీఫ్ పంట సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే పంటలు ఎండిపోవడానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నీళ్లు ఉండి కూడా పంటలు పండించుకోలేని దుస్థితి రాకుండా చూడాలని కోరారు. అన్ని పంపు సెట్లు వినియోగంలో తీసుకువచ్చి ఖరీఫ్ పంటకు నీరు అందించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనావేసేందుకు అధికారులు పంపుసెట్లు పరిశీలించాలని అధికారులకు సూచించారు.

# యూనియన్ బ్యాంక్ ఎదుట ఆందోళన

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. యూనియన్ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ దారులకు 2024 ఒప్పందం ప్రకారం 70 ఏళ్లలోపు పెన్షనర్లకు రూ. 30లక్షల ప్రమాద బీమా. రూ. 10లక్షల సహజ మరణ బీమా కల్పించడంలో బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా యూనియన్ బ్యాంక్ యజమాన్యం సింగరేణి రిటైర్డ్ బొగ్గు పెన్షన్ దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించకపోవడంపై

ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం, పది రోజుల్లోగా తమకు బీమా సౌకర్యం కల్పించకపోతే జిల్లా వ్యాప్తంగా కుటుంబాలతో సహా శాంతియుతంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సింగరేణి రిటైర్డు కార్మికులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com